RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 143, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 03 - సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-



### వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం...
## మరింత బలపడే అవకాశం

ఒడిశా మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా పయనించే అవకాశం

ఉత్తరాంధ్ర జిల్లాల్లో నేడు మోస్తరు నుంచి భారీ వర్షాల అంచనా

సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచన

### కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ
## కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ

- ఢిల్లీకి చేరిన కాళేశ్వరం వ్యవహారం
- ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- కేంద్ర, రాష్ట్ర శాఖల ప్రమేయంపై సమగ్ర దర్యాప్తు జరపాలని విన్నపం





## రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

- 2021 నాటి రాజ్‌భవన్ ముట్టడి కేసులో కీలక పరిణామం
- వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ హైకోర్టు ఆదేశాలు
- కేసు కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన రేవంత్
- కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఉన్నత న్యాయస్థానం సూచన
- తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా

# బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్...



హైదరాబాద్: గీత దాటితే బహిష్కరణలే తప్ప మరొకటి ఉండని పార్టీ.. అనూహ్య నిర్ణయం తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందన్న సంచలన అభియోగం మీద గులాబీ అధినేత కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే.. గతంలో పార్టీ తీసుకున్న చర్యల దృష్ట్యా కవిత బహిష్కరణ తప్పదంటూ ఈ ఉదయం నుంచి జోరుగా ఊహాగానాలు వినిపించాయి. అలాంటప్పుడు సస్పెన్షన్ వేటుతోనే ఎందుకు సరిపెట్టాల్సి వచ్చింది?.. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మో... పరే క్రమశిక్షణ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ వచ్చింది. విచారణలు, నోటీసులు, షోకాజ్‌ల్లాంటివేం లేకుండా నేరుగా కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ నుంచి సాగనంపుతూ వచ్చింది. గతంలో.. గాదె ఇన్నయ్య, విజయశాంతి, ఆలె నరేంద్ర, ఎమ్మెల్సీ భూపతి రెడ్డిపైనా బహిష్కరణ వేటే వేసింది. 2021లో ఈటల రాజేందర్‌పైనా నేరుగా బహిష్కరణ అస్త్రం ప్రయోగించింది. అలాంటిది గత 12 ఏళ్లుగా పార్టీలో మూలనపడిన క్రమశిక్షణ కమిటీని తెర మీదకు తెచ్చి మరీ.. కవితను సస్పెండ్ చేయడం ఆశ్చర్యానికి కలిగిస్తోంది.

కిందటి ఏడాది ఆగస్టులో.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలుకు మిగతా..2లో

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీఆర్ఎస్ పార్టీ షాక్ ఇచ్చింది. ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రకటన విడుదల చేసింది. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌లపై కవిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన కార్యదర్శులు సోమా భరత్ కుమార్, టి. రవీందర్ రావు పేర్ల మీద ప్రకటన వెలువడింది. "పార్టీ ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నందున పార్టీ అధిష్ఠానం ఈ విషయాలను తీవ్రంగా పరిగణిస్తోంది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారు కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు" అని బీఆర్ఎస్ తన ప్రకటనలో పేర్కొంది.



### దేవుడు రాజశేఖర్ రెడ్డి గారిని గొప్పగా వాడుకున్నారు: షర్మిల

వైఎస్ఆర్ 16వ వర్ధంతి .. నివాళులు అర్పించిన కుమార్తె షర్మిల

ప్రజల గుండెల్లో నాన్న ఇప్పటికీ బతికే ఉన్నారని భావోద్వేగ వ్యాఖ్యలు

దేవుడి పటాల పక్కన వైఎస్ఆర్ ఫొటో పెట్టి పూజలు చేస్తున్నారని వెల్లడి




### కేసీఆర్, హరీశ్ రావులకు ఊరటనిచ్చిన హైకోర్టు

- కాళేశ్వరం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు
- కేసీఆర్, హరీశ్ పిటిషన్లపై విచారణ

## ఏపీలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా చూస్తాం

"దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది

భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి

ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం




విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ఈస్ట్ కోస్ట్ మారీటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. "దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ, సెన్సార్లను వాడుకుంటున్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంట్రపెన్యూర్.. అనేది నా లక్ష్యం. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నా. గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాలి. ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. మిగతా..2లో

### దేశంలోనే తొలిసారిగా...
## సీకే దిన్నె పాఠశాలలో స్మార్ట్ కిచెన్ ప్రారంభం

- డిసెంబర్ నాటికి జిల్లాలో 33 కిచెన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి
- పనితీరును బట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్న మంత్రి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో సరికొత్త శకం మొదలైంది. దేశంలోనే తొలిసారిగా కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గంలోని సీకే దిన్నె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పూర్తి సౌరశక్తితో పనిచేసే 'సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్'ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన మిగతా..2లో



### భారత్‌లో తయారైన అతి చిన్న చిప్.. ప్రపంచంలో అతిపెద్ద మార్పు తేవడం ఖాయం: ప్రధాని మోదీ

భారత్‌లో తయారైన చిప్ ప్రపంచంలో పెను మార్పులు తెస్తుందన్న ప్రధాని

# టీడీపీకి ఆ ధైర్యం లేదు

నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన మాజీ సీఎం జగన్

ఓటర్ల స్వేచ్ఛను చంద్రబాబు హరించారంటూ ప్లకార్డులు ప్రదర్శించిన స్థానికులు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం




అమరావతి: కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలకు పాల్పడుతూ, ప్రజల ఓటు హక్కును కూడా కాలరాస్తున్నారని ఆయన మండిపడ్డారు. కడప జిల్లా నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన సందర్భంగా మిగతా..2లో



### కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్న కవిత!.. సర్వత్ర ఉత్కంఠ

బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్సీ కవిత

ఎమ్మెల్సీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసే యోచన

సొంతంగా కొత్త రాజకీయ పార్టీ పెట్టనున్నట్లు ప్రచారం

# ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్నా...

### 7.8 శాతం వృద్ధి సాధించాం: మోదీ

ఆర్థిక స్వార్థంతో ప్రపంచ దేశాలు సతమతం

భారత్ మాత్రం 7.8 శాతం జీడీపీ వృద్ధి సాధించిందన్న ప్రధాని

భారత్‌పై ప్రపంచానికి నమ్మకం పెరిగిందన్న మోదీ

మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ఖాయమని ధీమా



ఢిల్లీ: ప్రపంచంలోని అనేక దేశాలు 'ఆర్థిక స్వార్థం' కారణంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుంటే, భారత్ మాత్రం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన మిగతా..2లో

### 'మీకు కన్నడ తెలుసా?'.. కర్ణాటక సీఎం ప్రశ్నకు
## రాష్ట్రపతి ఆసక్తికర సమాధానం!

ఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కన్నడ భాషను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అడిగిన ఓ ప్రశ్నకు ఆమె చిరునవ్వుతో ఈ విధంగా సమాధానమిచ్చారు. మైసూరులోని అఖిల భారత వాక్ శ్రవణ సంస్థ (ఏఐఐఎస్‌హెచ్) వజ్రోత్సవ వేడుకల్లో సోమవారం ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి సమక్షంలో సీఎం సిద్ధరామయ్య తన ప్రసంగాన్ని కన్నడలో ప్రారంభించారు. ఆ తర్వాత వేదికపై ఉన్న రాష్ట్రపతి వైపు చూస్తూ నవ్వుతూ, "మీకు కన్నడ అర్థమవుతుందా?" అని ప్రశ్నించారు. దీనికి రాష్ట్రపతి తన ప్రసంగంలో బదులిచ్చారు. "గౌరవ ముఖ్యమంత్రి గారు నేను ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. కన్నడ నా మాతృభాష కాకపోయినా, మన దేశంలోని అన్ని భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలంటే నాకు ఎనలేని ప్రేమ. వాటన్నిటినీ నేను మనస్ఫూర్తిగా గౌరవిస్తాను" అని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ భాషను, సంస్కృతిని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. "నేను తప్పకుండా కొద్ది కొద్దిగా కన్నడ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను" అని ఆమె చెప్పడంతో సభలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. కాగా, కర్ణాటకలో నివసించే ప్రతి ఒక్కరూ కన్నడ మాట్లాడటం నేర్చుకోవాలని సీఎం సిద్ధరామయ్య గతంలో పలుమార్లు సూచించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పర్యటనలో భాగంగా తొలుత మైసూరు విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్, సీఎం సిద్ధరామయ్య స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్, కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు, బీజేపీ ఎంపీ యదువీర్ వాడియార్ తదితరులు పాల్గొన్నారు.

### అమరావతిలో ఐటీకి కొత్త జోష్..
## 50 ఎకరాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగంలో ఒక కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ సంస్థ ఐబీఎం భాగస్వామ్యంతో 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ సోమవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టుతో రాజధాని ప్రాంతంలో అత్యాధునిక సాంకేతికతకు బీజం పడనుంది. ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, అమరావతిలో 50 ఎకరాల విస్తీర్ణంలో 'అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్' (ఏక్యూసీసీ)ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో ఐబీఎం కీలక పాత్ర పోషించనుంది. ఈ సెంటర్‌లో 133 బిట్ సామర్థ్యమున్న సిస్టమ్‌తో పాటు, 5కే గేట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఉచితంగా ఏర్పాటు చేసేందుకు ఐబీఎం ముందుకొచ్చింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం పెట్టిన ప్రతిపాదనలకు ఐబీఎం అంగీకారం తెలిపింది. దీని ప్రకారం, చదరపు అడుగుకు రూ. 30 చొప్పున చెల్లించడంతో పాటు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు నాలుగేళ్ల పాటు ఏటా 365 గంటల ఉచిత ఇంటర్నెట్ సేవలను అందించనుంది. ఈ క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో రాజధానిలో సమాచార, సాంకేతిక రంగాలకు సరికొత్త దిశానిర్దేశం లభించనుందని అధికారులు భావిస్తున్నారు.

## కేసీఆర్, హరీశ్ రావులకు
## ఊరటనిచ్చిన హైకోర్టు

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని నిరోధించాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకల కేసును దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. సీబీఐ దర్యాప్తునకు, జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికకు ఎలాంటి సంబంధం ఉండదని కూడా ఏజీ స్పష్టం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ పిటిషన్‌పై లోతైన విచారణ జరపాల్సి ఉందని అభిప్రాయపడింది. వెకేషన్ అనంతరం దీనిపై విచారణ చేపడతామని పేర్కొంటూ, తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు పిటిషనర్లపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో కేసీఆర్, హరీశ్ రావులకు తాత్కాలికంగా ఊరట లభించినట్లయింది.း

## రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయనకు మినహాయింపు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, 2021లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టాయి. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు రేవంత్ రెడ్డితో పాటు పలువ ురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, తనపై నమోదైన ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, కింది కోర్టులో విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావడం నుంచి ఆయనకు మినహాయింపు ఇచ్చింది. ఈ వ్యవహారంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావును హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల,అనగా అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

### దేవుడు రాజశేఖర్ రెడ్డి గారిని
## గొప్పగా వాడుకున్నారు: షర్మిల

అమరావతి: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఘన నివాళులు అర్పించారు. తన తండ్రి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఇప్పటికీ ఎందరో తమ ఇళ్లలో దేవుడిగా పూజిస్తున్నారని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. "వైఎస్ఆర్ గారిది అద్భుతమైన జీవితం. దేవుడు రాజశేఖర్ రెడ్డి గారిని గొప్పగా వాడుకున్నారు. ఆయన మరణించి 16 ఏళ్లు అయినా నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఇప్పటికీ దేవుడి పటాల పక్కన వైఎస్ఆర్ గారి ఫోటో పెట్టి పూజిస్తున్నారు. ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి గొప్ప పథకాలు వైఎస్ఆర్ గుండెల్లోంచి పుట్టినవి. ఈ పథకాలతో లబ్ధి పొందని తెలుగు గడపే లేదు. వైఎస్ఆర్ గారిని గుండెల్లో పెట్టుకొని పూజించే ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. వైఎస్ఆర్ గారు చనిపోయాక ఆ బాధను జీర్ణించుకోలేక గుండె పగిలి 700 మంది చనిపోయారు. ఈ సందర్భంగా వారికి కూడా మనసారా నివాళులు అర్పిస్తున్నాం" అని షర్మిల పేర్కొన్నారు.

### భారత్‌లో తయారైన అతి చిన్న చిప్..
## ప్రపంచంలో అతిపెద్ద మార్పు తేవడం ఖాయం

ఢిల్లీ: భారత్‌లో తయారైన అతి చిన్న చిప్ ప్రపంచంలో అతిపెద్ద మార్పును తీసుకువచ్చే రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ రంగంలోకి ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, ప్రస్తుతం భారతదేశ పురోగతిని ఎవరూ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన 'ఇండియా సెమీకాన్ 2025' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "భారత్‌లో తయారైన చిన్న చిప్ ప్రపంచ గతిని మార్చేస్తుంది. మనం ఈ రంగంలోకి ఆలస్యంగా వచ్చినా, ఇప్పుడు మమ్మల్ని ఎవరూ ఆపలేరు" అని అన్నారు. 20వ శతాబ్దపు ఆర్థిక వ్యవస్థను పెట్రోలియం నడిపిస్తే, 21వ శతాబ్దపు భవిష్యత్తును సెమీకండక్టర్లే నిర్దేశిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. "ఒకప్పుడు చమురు బావుల నుంచి ఎంత పెట్రోల్ తీశారన్న దానిపై ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉండేది. కానీ నేడు, ప్రపంచ అసలైన శక్తి ఒక చిన్న చిప్‌లో ఇమిడి ఉంది. పరిమాణంలో ఇది చిన్నదే అయినా, ప్రపంచ ప్రగతిని వేగవంతం చేసే సత్తా దీనికుంది" అని మోదీ అన్నారు. ఈ కార్యక్రమానికి 40 నుంచి 50 దేశాల ప్రతినిధులు హాజరుకావడమే భారతదేశ యువశక్తి, ఆవిష్కరణలపై ప్రపంచానికి ఉన్న నమ్మకానికి నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. "ప్రపంచం భారత్‌ను విశ్వసిస్తోంది. మనతో కలిసి సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించేందుకు సిద్ధంగా ఉంది" అని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్ విలువ 600 బిలియన్ డాలర్లుగా ఉందని, రాబోయే కొన్నేళ్లలో ఇది 1 ట్రిలియన్ డాలర్లను దాటుతుందని అంచనా వేశారని మోదీ గుర్తుచేశారు. ఈ వృద్ధి కారణంగానే పెట్టుబడిదారులు భారత్ వైపు చూస్తున్నారన్నారు. కేవలం బ్యాక్-ఎండ్ పనులకే పరిమితం కాకుండా, డిజైన్ నుంచి తయారీ వరకు పూర్తిస్థాయి సామర్థ్యంతో భారత్ ఎదుగుతోందని తెలిపారు. తమ ప్రభుత్వ విధానాలు తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా దీర్ఘకాలిక లక్ష్యాలతో రూపొందించబడ్డాయని, ఇప్పటికే రెండో దశ సెమీకండక్టర్ మిషన్‌పై దృష్టి సారించామని వెల్లడించారు. "భవిష్యత్తులో మన గుర్తింపు 'డిజైన్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా'నే అవుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఏపీలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా చూస్తాం

మొదటి పేజి తరువాయి

ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టవిటీలో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.

### వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం...
## మరింత బలపడే అవకాశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాయవ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం రానున్న 24 గంటల్లో అదే ప్రాంతంలో మరింత బలపడనుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ తదుపరి 24 గంటల్లో ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఒడిశా మీదుగా ప్రయాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని కారణంగా సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, తీరం వెంబడి గాలుల తీవ్రత కూడా పెరగవచ్చని తెలిపారు. ఈ అల్పపీడనం ప్రభావంతో ఇవాళ ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం నుంచి ఏలూరు జిల్లా వరకు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అధికారులు వెల్లడించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురిసే సూచనలున్నాయి. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడవచ్చని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో అధికారులు మత్స్యకారులకు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే ప్రమాదం ఉన్నందున ఎవరూ వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. అదేవిధంగా, నదులు, వాగుల సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

## కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు
## కోరుతూ కేంద్రానికి
## తెలంగాణ సర్కార్ లేఖ

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ప్రాజెక్టుపై సీబీఐతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం కేంద్ర హోం శాఖకు అధికారికంగా లేఖ రాసింది. కాళేశ్వరంపై నియమించిన జ్యుడీషియల్ కమిషన్ సమర్పించిన నివేదికను ఆధారం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ వ్యవహారం ఇప్పుడు ఢిల్లీకి చేరినట్లయింది. కాళేశ్వరం కమిషన్ తన నివేదికలో పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా మేడిగడ్డ బ్యారేజీ పనులకు చెల్లించిన బిల్లులు, ఆ నిధులు చివరికి ఎవరెవరికి చేరాయన్న దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. అంతేకాకుండా, కాళేశ్వరం ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాత్రపైన కూడా విచారణ జరపాలని కమిషన్ సిఫారసు చేసింది. ఈ ప్రాజెక్టులో కేంద్ర, రాష్ట్రాలకు చెందిన అనేక శాఖల ప్రమేయం ఉన్నందున, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపిస్తేనే పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్ర హోం శాఖ ఆమోదిస్తే, కాళేశ్వరం బ్యారేజీలపై సీబీఐ దర్యాప్తు మొదలవుతుంది. ఈ పరిణామంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. సీబీఐ దర్యాప్తు విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## కీలక నిర్ణయం దిశగా
## అడుగులు వేస్తున్న కవిత!.. సర్వత్ర ఉత్కంఠ

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో, కవిత సంచలన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు, తన ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని ఆమె దాదాపుగా నిర్ణయించుకున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ తనపై అనర్హత వేటు వేయాలని ఫిర్యాదు చేయకముందే, తానే స్వయంగా ఎమ్మెల్సీ పదవిని వదులుకోవాలని కవిత యోచిస్తున్నారని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. పార్టీతో అన్ని సంబంధాలను పూర్తిగా తెంచుకోవాలనే ఉద్దేశంతోనే ఆమె ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. సస్పెన్షన్ అనంతరం తన ముఖ్య అనుచరులతో విస్తృతంగా చర్చలు జరిపిన కవిత, ఈ మేరకు ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇంతటితో ఆగకుండా, త్వరలోనే సొంతంగా కొత్త రాజకీయ పార్టీని ప్రకటించే యోచనలో కవిత ఉన్నట్లు ఆమె అనుచరులు బలంగా చెబుతున్నారు. దీనిపై పూర్తి స్పష్టత ఇచ్చేందుకు ఆమె రేపు మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. కవిత ఎలాంటి ప్రకటన చేయనున్నారనే ఉత్కంఠ సర్వత్ర నెలకొంది.

## ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్నా...

మొదటి పేజి తరువాయి

మంగళవారం జరిగిన 'సెమికాన్ 2025' సదస్సులో ఆయన మాట్లాడుతూ, ప్రపంచం అనిశ్చితిలో ఉన్నప్పటికీ భారత్ ఆర్థికంగా బలంగా నిలబడిందని అన్నారు. భారత్ ఇప్పుడు కేవలం బ్యాకెండ్ కార్యకలాపాలకు పరిమితం కాకుండా, సెమీకండక్టర్ల రూపకల్పన, తయారీ, ప్యాకేజింగ్ వరకు పూర్తిస్థాయి సామర్థ్యం గల దేశంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ వివరించారు. "భారత్‌పై ప్రపంచానికి నమ్మకం ఉంది. అందుకే సెమీకండక్టర్ల భవిష్యత్తును ఇక్కడ నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాయి" అని మోదీ అన్నారు. అమెరికా వంటి దేశాలు అనుసరిస్తున్న టారిఫ్ విధానాల వల్ల ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ సదస్సులో కూడా సభ్య దేశాలు ఏకపక్ష ఆర్థిక ఆంక్షలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేశాయి. ఈ సదస్సులో మోదీతో పాటు చైనా, రష్యా అధ్యక్షులు కూడా పాల్గొన్నారు. సెమీకండక్టర్ల రంగంలో వేగానికి అత్యంత ప్రాధాన్యత ఉందని, అందుకే ప్రభుత్వం 'ఫైల్ నుంచి ఫ్యాక్టరీకి' పట్టే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తోందని మోదీ తెలిపారు. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులన్నీ ఒకే చోట లభించేలా 'నేషనల్ సింగిల్ విండో సిస్టమ్'ను అమలు చేస్తున్నామని, దీనివల్ల పెట్టుబడిదారులకు కాగితాల భారం తగ్గిందని వివరించారు. ఈ వృద్ధి పథంలోనే భారత్ త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రాజకుటుంబంలో పుట్టిన రాహుల్ కు ఒక పేద తల్లి పడిన బాధ, ఆమె కొడుకు పోరాటం అర్ధం కావు: ప్రధాని మోదీ

ఢిల్లీ: దివంగతురాలైన తన తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి బీహార్ లో కొందరు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావోద్వేగంతో స్పందించారు. అది కేవలం తన తల్లికి జరిగిన అవమానం కాదని, దేశంలోని కోట్లాది మంది తల్లులు, సోదరీమణులను కించపరచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిర్వహించిన ఓ ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు బీజేపీ ఆరోపించింది. మంగళవారం నాడు బీహార్‌కు చెందిన సుమారు 20 లక్షల మంది మహిళలతో వర్చువల్ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు పాల్గొన్న సభలో నా తల్లిని దూషించారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా బాధించాయి. బీహార్ ప్రజలు కూడా ఈ వ్యాఖ్యలతో బాధపడ్డారని నాకు తెలుసు" అని అన్నారు. తన తల్లి పడిన కష్టాలను గుర్తుచేసుకుంటూ, "మా బట్టల కోసం ప్రతి పైసా కూడబెట్టింది. అనారోగ్యంతో ఉన్నా పనిచేసి కుటుంబాన్ని పోషించింది. దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. తల్లి స్థానం దేవుడి కంటే గొప్పది" అని మోదీ ఉద్వేగానికి లోనయ్యారు. రాజకుటుంబాల్లో పుట్టిన రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్‌లకు ఒక పేద తల్లి పడిన బాధ, ఆమె కొడుకు చేసే పోరాటం అర్థం కావని విమర్శించారు. అధికారం కోసం స్వార్థంతో పనిచేస్తున్నారని, ప్రజలు తనను ఆశీర్వదించి ప్రధానిని చేస్తే కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. మోదీ తల్లిపై వ్యాఖ్యల పట్ల బీజేపీ నేతలు పాట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## టీడీపీకి ఆ ధైర్యం లేదు

మొదటి పేజి తరువాయి

కడప జిల్లా నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా, ఇటీవల జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార టీడీపీ నేతలు అరాచకాలకు పాల్పడ్డారంటూ పలువురు గ్రామస్థులు ఆయన వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఓటర్లపై కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. "ఓటర్ల స్వేచ్ఛను హరించిన చంద్రబాబు" అంటూ ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసనను తెలిపారు. గ్రామస్థులు చెప్పిన విషయాలపై జగన్ స్పందిస్తూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించే ధైర్యం తెలుగుదేశం పార్టీకి లేదు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా అడ్డుకున్నారు. పోలీసుల సాయంతో దౌర్జన్యాలు చేశారు" అని జగన్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలతో ప్రజలను మోసం చేశారని కూడా ఆయన విమర్శించారు.

## దేశంలోనే తొలిసారిగా... సీకే దిన్నె పాఠశాలలో స్మార్ట్ కిచెన్ ప్రారంభం



రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆధునిక వంటశాల ద్వారా వేలాది మంది విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సీకే దిన్నెతో పాటు కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, కడపలో ఒకటి... మొత్తం ఐదు స్మార్ట్ కిచెన్‌లను మంత్రి లోకేశ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఈ ఐదు వంటశాలల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన 13 వాహనాల ద్వారా ఆహారాన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ఈ వాహనాలను, వంట కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్వో ప్లాంట్‌ను కూడా మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో, ఆర్వో నీటిని మాత్రమే ఉపయోగిస్తూ ఇక్కడ వంట చేస్తారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచి, శుచితో కూడిన భోజనాన్ని నిర్దేశిత సమయానికి అందిస్తామని సిబ్బంది మంత్రికి వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం: మంత్రి లోకేశ్

ఈ కార్యక్రమం పనితీరును సమీక్షించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అమలుచేసే ఆలోచన ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "సీకే దిన్నె స్మార్ట్ కిచెన్ ఒక పైలట్ ప్రాజెక్ట్. దీని పనితీరును నిశితంగా పరిశీలిస్తాం. తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, అవసరమైన మార్పులు చేసి మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతాం. ఈ ఏడాది డిసెంబర్ నాటికి కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్‌లను ఏర్పాటు చేసి, 1,24,689 మంది విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. అనంతరం స్మార్ట్ కిచెన్‌ను సందర్శించిన ఆయన, వంటకు ఉపయోగిస్తున్న సరుకుల నాణ్యతను, తయారీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

విద్యార్థులతో ముఖాముఖి... ఈసారి నాకూ పరీక్షే!

అనంతరం మంత్రి లోకేశ్ పదో తరగతి క్లాస్ రూంను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. గత ఏడాది కాలంగా విద్యావ్యవస్థలో తెచ్చిన సంస్కరణలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సెమిస్టర్ విధానంలో పాఠ్యపుస్తకాలు ఇవ్వడం వల్ల పుస్తకాల మోత బరువు తగ్గిందని విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు. సన్నబియ్యంతో భోజనం పెట్టడం వల్ల అన్నం చాలా రుచిగా ఉంటోందని క్లాస్ లీడర్ జాస్మిన్ చెప్పింది. ఈ సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్, కొత్త బెంచీలు కావాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని విద్యార్థులు కోరగా, త్వరలోనే వాటిని ఏర్పాటు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. కొత్తగా ఇచ్చిన యూనిఫాంలు, బ్యాగుల నాణ్యత బాగుందని, అయితే బ్యాగుల సైజు కొంచెం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని తాను గీసిన లోకేశ్ ముఖచిత్రాన్ని ఆయనకు బహూకరించింది. విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తవుతుంది. మీరంతా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి. ఈసారి పరీక్ష మీకు మాత్రమే కాదు, నాకు కూడా. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని అన్నారు. తరగతి గదులను పరిశీలిస్తున్న సమయంలో గంగిరెడ్డి గణేశ్ రెడ్డి అనే విద్యార్థి నోట్‌బుక్‌లోని చేతిరాతను చూసి ముగ్ధుడైన లోకేశ్, ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణితో సమావేశమైన మంత్రి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సూచనలు కోరారు. ఉపాధ్యాయులపై పీటీఎం మినహా మరే ఇతర అదనపు భారాన్ని మోపడం లేదని, విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకుని నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అక్కడికక్కడే పాఠశాలలో ఆర్వో తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను మంత్రి లోకేశ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెంట జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఎమ్మెల్యేలు చైతన్య రెడ్డి, మాధవీరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్...

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలుకు వెళ్లొచ్చాక కవిత కొంతకాలం పాటు వ్యక్తిగత జీవితం మీదే ఫోకస్ చేశారు. అయితే.. ఈ ఏడాదిలో క్రియాశీలకంగా మారిన ఆమె 2.0 రాజకీయంతో సొంత పార్టీకే వరుస షాకులు ఇస్తూ వచ్చారు.

షాక్ నెంబర్ 1..

పార్టీ ఆవిర్భావ వేడుకలపై విమర్శలతో బహిరంగ లేఖ రాయడం మే నెలలో కలకలం రేపింది. రజతోత్సవ సభ(బీఆర్ఎస్ సస్లివర? జూబ్లీ వేడుకలో)లో సాగిన అధినేత ప్రసంగంపై కేడర్ అసంతృప్తిగా ఉందంటూ.. కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాయడం సంచలనంగా మారింది. ఈ క్రమంలో కేసీఆర్ దేవుడేకానీ చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించారు. అంతేకాదు.. తన తండ్రికి రాసిన లేఖను కొందరు ఉద్దేశపూర్వకంగానే బయటపెట్టారంటూ మండిపడ్డారామె.

షాక్ నెంబర్ 2..

పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చించడం మంచిదికాదన్న సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి... కేవలం ట్వీట్లకే పరిమితం అయితే ఎలా? అని మే 29వ తేదీన జరిగిన మీడియా చిట్‌చాట్‌లో వ్యాఖ్యానించారు. ఆపై రెండు రోజులుగా కొత్తగా తెలంగాణ జాగృతి కొత్త కార్యాలయాన్ని బంజారాహిల్స్‌లో ప్రారంభించారు. అంతేకాదు.. ఈ ఏడాది కేటీఆర్ చేతికి కవిత రాఖీ కూడా కట్టకపోవడం చర్చనీయాంశంగా మారింది.

షాక్ నెంబర్ 3..

కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు విచారణ నోటీసులు ఇవ్వడంపై నిరసనగా.. జూన్ 10వ తేదీన ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించారామె. అయితే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పూర్తిగా దూరంగా ఉంది.

షాక్ నెంబర్ 4..

జూన్ 16వ తేదీన.. ఫార్ములా ఈకార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ముందు విచారణకు హాజరైతే.. అదేరోజు అదేంపట్టనట్లు జగిత్యాలలో ఆమె పర్యటించారు.

షాక్ నెంబర్ 5..

జులైలో.. జహీరాబాద్‌లో జరిగిన బీసీ రిజర్వేషన్ల సభలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్‌మల్లన్న కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దానికి ఆమె వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు మండలి చైర్మన్‌కు ఆమె మల్లన్నపై చర్యలు తీసుకోవాలంటూ లేఖ కూడా రాశారు. అయితే ఇంత జరిగినా.. బీఆర్ఎస్ ఈ వ్యవహారానికి దూరంగా ఉంది.

షాక్ నెంబర్ 6..

బీఆర్ఎస్ కేడర్‌ను అయోమయానికి గురిచేసిన పరిణామం ఇది. జులై 26వ తేదీన ఉప్పల్‌లో కేటీఆర్ బీఆర్ఎస్‌వీ సభ, కొంపల్లిలో తెలంగాణ జాగృతి కార్యక్రమాలను కవిత నిర్వహించారు.

షాక్ నెంబర్ 7..

పార్టీతో సంబంధం లేకుండా బీసీ రిజర్వేషన్ల సాధనదీక్ష చేపట్టారు. జై బీసీ.. జై జాగృతి నినాదాలు చేశారు

షాక్ నెంబర్ 7..

ఆగష్టు 5వ తేదీన మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నల్లగొండలో బీఆర్ఎస్‌ను నాశనం చేసిన లిల్లీపుట్ నేత వ్యాఖ్యానించడం తీవ్ర కలకలం రేపింది.

షాక్ నెంబర్ 8..

కాళేశ్వరంపై బాంబ్ పేల్చారామె. హరీష్‌రావు, సంతోష్ రావుల వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందంటూ సంచలన ఆరోపణలు చేశారు. తన తండ్రిపై సీబీఐ ఎంక్వైరీనా అంటూ రగిలిపోయిన ఆమె.. ఇంతదాకా వచ్చినా పట్టనట్లు ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారామె. ఈ వరుస షాకులిస్తున్నా.. తనపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఆమె విమర్శలకు మరింత పదును పెట్టారు. అయితే ఆమె చేసిన వ్యాఖ్యలను అధినేత కేసీఆర్ పరిగణనలోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కవితపై కఠిన చర్యలే ఉండాలని సీనియర్లు పలువురు కేసీఆర్ వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే జాగృతి సుదీర్ఘంగా బీఆర్ఎస్‌కు అనుబంధ సంస్థగా కొనసాగుతుండడం.. కవిత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటే తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందనే దానిపై బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ మంతనాలు జరిపారు. కవితపై తీసుకోబోయే చర్యలు రాజకీయంగా ఎలాంటి ప్రభావం ఉంటుందనే దానిపై తీవ్రంగా చర్చించారు. చివరాఖరికి సస్పెండ్ వైపే మొగ్గు చూపారు. ఇప్పుడు.. కవిత నెక్ట్ స్టెప్ ఏంటన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. మొత్తంగా.. బీఆర్ఎస్‌లో 2025 ఏడాది కల్వకుంట్ల కవిత కల్లోలనామ సంవత్సరంగా మిగిలిపోనుంది.

# తెలంగాణలో ఏసీబీ దూకుడు

## ఎనిమిది నెలల్లో 167 మంది ప్రభుత్వ ఉద్యోగుల అరెస్ట్

Government of Telangana
అవినీతి నిరోధక శాఖ
ANTI CORRUPTION BUREAU

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దూకుడుగా ముందుకెళుతోంది. గడచిన 8 నెలల్లో 179 కేసులు నమోదు చేసి అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ఇప్పటి వరకు 168 మంది ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ అరెస్ట్ చేసింది. మొత్తం రూ.44.30 కోట్ల విలువైన ఆస్తులు సీజ్ చేసింది. గత నెల ఆగస్ట్?లో ఏసీబీ 31 కేసులు నమోదు చేసింది. 22 మంది ప్రభుత్వ ఉద్యోగులు, నలుగురు ప్రైవేట్ ఉద్యోగులను అరెస్ట్ చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ఫ్రీ హ్యాండ్ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా ఏ హోదాలో ఉన్నా ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ఫ్రీ నంబర్?ను, వాట్సాప్ నంబర్?ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు. బాధితుల నుంచి భారీగా ఫిర్యాదులు అందు తున్నాయి.ఆ ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి, లంచగొండులకు చెక్ పెడుతున్నారు. అక్రమాస్తులు ఉన్న ఆఫీసర్లనూ గుర్తిస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన ఉన్నతాధికారుల ఇండ్లలో ఇటీవల తనిఖీలు చేసి వందల కోట్లు విలువ చేసే ఆస్తులను ఏసీబీ సీజ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రతి నెల సగటున 20 మంది అవినీతి అధికారులు పట్టుబడుతున్నారు. సగటున నెలకు 20 కేసులు రికార్డవుతుండగా 20 మంది అరెస్టవు తున్నారు. ఈ ఎనిమిది నెలల్లో పట్టుబడ్డవాళ్లలో 20 మందికి పైగా మహిళా అధికారులతో పాటు పలువురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఏసీబీ నమోదు చేసిన కేసులు, పట్టుబడ్డ అధికారుల లెక్కలు చూస్తే అవినీతిలో ఫస్ట్ ప్లేస్?లో రెవెన్యూ శాఖ, రెండో ప్లేస్?లో పోలీస్ శాఖ, మూడో ప్లేస్?లో మున్సిపల్ శాఖ ఉన్నాయి.

# వైఎస్సార్ సేవలను స్మరించిన కాంగ్రెస్ నేతలు



జూలూరుపాడు, నేటి శుభోదయ ::: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం జూలూరుపాడు లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "వైఎస్సార్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు. ఆయన ఆలోచనలు, సంకల్పాలు మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి" అని అన్నారు.



## కారంపూడి లో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పల్నాడు జిల్లా కారంపూడి: కారంపూడి పట్టణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద దివంగత నేత మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ప్రజల కోసం సంక్షేమం, ప్రగతి కోసం కృషి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పేద ప్రజల కోసం ఉచిత ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం అందించి ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలను కాపాడారని సందర్భంగా వారు గుర్తు చేశారు. విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకంతో లక్షలాది పేద విద్యార్థులకు మేలు జరిగిందని అన్నారు. రైతులకు ఉచితంగా కరెంట్ అందించి రైతులను ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము, చంద్రశేఖర్ , వైసీపీ మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, యువజన విభాగ అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పిటిసి షేక్. షఫీ, పట్టణ అధ్యక్షులు బొమ్మిన. అల్లయ్య, షేక్.ఆరిఫ్, షేక్ అక్బర్, లింగయ్య, బొంకురి. నాగేశ్వరావు, జాన్ పాల్, కిల్లా కాశీ,పుల్లారెడ్డి, నాగిరెడ్డి, తదితర వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ డి ఎస్ పి కేదాసు నర్సయ్యకు సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ షటిల్ పోటీలలో నెగ్గి అంతర్జాతీయ షటిల్ పోటీలలో ఎంపికైన ఖమ్మం ఖ్యాతిని మరింతగా పెంచిన మున్నూరు కాపు ముద్దు బిడ్డ కేదాసు నర్సయ్యను వారి ఇంటి వద్ద మంగళవారం కలిసి సత్కరించిన మున్నూరు కాపు జిల్లా నాయకత్వం. 75 సంవత్సరాల వయసులో పట్టుదలతో ఎదిగిన నవ యువకుడు మన కేదాసు నర్సన్న అని వారిని సన్మానించుకోవడం మాకు ఆనందం కలిగిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు అన్నారు. తాను ఉన్నతమైన పోలీసు ఉద్యోగం చేసి పట్టుదలతో ఈనాడు అంతర్జాతీయ స్థాయిలో ఎదగడం మాములు విషయం కాదని శెట్టి కొనియాడారు. ఇంటర్నేషనల్ స్థాయిలో థాయిలాండ్ లో జరిగే షటిల్ టోర్నమెంట్లలో గెలిచి రావాలని మనస్పూర్తిగా కోరుకుంటు అభినందిస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు చైర్మన్ కనిశెట్టి నర్సయ్య, సి హెచ్ విప్లవ్ కుమార్, తాళ్ళూరి సోమయ్య, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుతోట ఉపేందర్, ఎర్రా అప్పారావు, మాటేటి రవి, కర్నాటి సోమయ్య, తిరుమల శెట్టి జయప్రకాశ్ కోనేటి నారాయణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# టి.టి.డి గోసంరక్షణ కమిటీ సభ్యుడు కోటి శ్రీధర్ కి సన్మానం లక్ష్మీ నివాస్

## టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:) : తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి) గో సంరక్షణ సెల్ ఎక్స్పర్ట్ కమిటీ సభ్యునిగా నియమితులైన కోటి శ్రీధర్ ని (టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ఘనంగా సన్మానించారు. గోవు సంరక్షణకు నిబద్ధతతో పనిచేస్తూ, గోమాత సేవలో తనదైన ముద్రవేసిన కోటి శ్రీధర్ , ఈ అరుదైన బాధ్యతకు ఎంపిక కావడం గర్వకారణమని లక్ష్మీ నివాస్ ప్రశంసించారు. నూతన పదవికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు గోభక్తులు, సంస్థ ప్రతినిధులు, సమాజ సేవకులు పాల్గొన్నారు. గోమాత సేవలో అలుపెరగని కృషి చేసే ప్రతి వ్యక్తికీ ఇదొక ప్రేరణగా నిలుస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు.

# రాత్రికి రాత్రే సమాధులు మాయం

- పూర్వీకుల అస్తికలు ఇవ్వాలని డిమాండ్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు టి. యదేశ్
- మహేశ్వరం మండల పరిధిలోని డబిల్ గూడాలో ఘటన
- సమాధులలో అస్థికలను మాయం చేసిన ఓ రియాల్టర్ పై కేసు నమోదు చేసిన కుటుంబ సభ్యులు



డబిల్ గూడలో.. గతంలో ఉన్న దళితుల గోరీలు

(నేటి శుభోదయ ప్రతినిది మహేశ్వరం సెప్టెంబర్ 02:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని డబిల్ గుడా గ్రామంలో.. బిజెపి మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదీష్ మాట్లాడుతూ. సమాధుల తీసేటప్పుడు కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా తీస్తారు అంటూ.. ఎంతటి వారైనా సరే దళితులకు న్యాయం జరిగేంత వరకు బిజెపి పార్టీ అండగా ఉంటుంది అంటూ... రాత్రికి రాత్రి సమాధులు మాయం... పూర్వీకుల ఆస్తికలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న కుటుంబీకులు... ఓ రియల్ టర్ పై కుటుంబీకుల ఆరోపణ. న్యాయం చేయాలని విన్నపం. దళితుల స్మశాన వాటికలో గోరీలను కూల్చేసి, బొందలు తవ్వి, అందులో అస్థికలను మాయం చేశాడు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది గ్రామస్తులు



సమాధులు మాయం
పూర్వీకుల ఆస్తికలు ఇవ్వాలని డిమాండ్

వివరాల ప్రకారం.. డబిల్ గూడా దళిత కుటుంబానికి చెందిన జన్నపాక కుటుంబ సభ్యులు సర్వేనెంబర్ 24 లో సొంత వ్యవసాయ భూమిలో సమాధులు పెట్టుకున్నారు స్థలాన్ని వదిలేసి 2006లో



సమాధుల వద్ద కన్నీటి పర్యమైన కుటుంబ సభ్యులు

హైదరాబాద్కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి భూమిని విక్రయించారు ఈ భూమి ముగ్గురి చేతులు మారి ప్రస్తుతం రవి వర్మ అనే వ్యక్తి పేరు పై ఉంది స్మశాన వాటిక స్థలంలో ఇప్పటికే గోరీలు నిర్మించారు వీటిని తొలగించాలని కొద్ది రోజులుగా ప్రణాళికలు వేస్తున్న ఆయన ఆదివారం అర్ధరాత్రి తన అనుచరులతో గోరీలను తవ్వేసి అందులో అస్థికలను మాయం చేశారు సోమవారం తెల్లవారుజామున ఇది గమనించిన బాధ్యత కుటుంబ సభ్యులు పూర్ణ విలపించారు కనీసం సమాచారం ఇవ్వకుండా తమ పొలంలోని గోరీలను ధ్వంసం చేయడంతో పాటు అస్థికలను ఆనవాళ్లను కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమాధులను తీసేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జనపగా బాలమని అంజమ్మ బాలు రాములు తదితరులు డిమాండ్ చేశారు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ ఘటనపై బిజెపి పార్టీ మహేశ్వరం



దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతా... బిజెపి పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు.. టి యాదేశ్



గోరీలను ధ్వంసం చేసి ఆస్తికలు మాయం చేసిన ప్రదేశం

మండల్ అధ్యక్షులు టి యాదేశ్ తీవ్రంగా ఖండిస్తూ... కుటుంబ సభ్యులకు.. అస్థికలను అందజేయకపోతే.. బిజెపి పార్టీ నాయకులతో పాటు... దళిత నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు టి యదీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు

## కాల్వొడ్డు గణేశ్ విగ్రహాల నిమజ్జనం ఘాట్ ను పరిశీలించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని కాల్వవొడ్డు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజా, నగర మేయర్ నిరజా, సంభాధ్రి ఉత్సవ కమిటీ వారితో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. మున్నేరు వరద ఉదృతి దృష్టిలో పెట్టుకొని నిమజ్జనం అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రత్యామ్నయ మార్గాలలో వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, ఎఎంసి అనిల్, డిఈఈ శ్రీనివాస్ రావు, సంభాధ్రి ఉత్సవ కమిటీ విద్యాసాగర్, వినోద్ లహౌటి, తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ అడుగుజాడలలో నడుద్దాం.. ఆవుల యాదయ్య

### మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించిన.. ఆవుల యాదయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 02:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మాట్లాడుతూ ... జనహృదయనేత, సంక్షేమ ప్రదాత, పేదలకు భరోసా ఆరోగ్యశ్రీ ప్రదాత పేదల పెన్నిధి ప్రజా పాలనకు నిలువెత్తు ఆదర్శం ఆరోగ్యశ్రీ గృహ నిర్మాణం ఫీజు రియంబర్స్మెంట్ రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు రూపకల్ప నా చేసిన ఘనత పేదల జీవితాల్లో వెలుగు నింపిన మహా నేత మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అంటూ వైయస్సార్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య అన్నారు ఆంధ్రప్రదేశ్ దివంగత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకోవాలని రాజశేఖరరెడ్డి లాంటి మహాతమైన వ్యక్తి మరొకరు పుట్టరని ప్రస్తుతం ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని ఆయన ఆశయాలు అడుగుజాడల్లో అందరం నడుస్తున్నామని ప్రతి కార్యకర్త కూడా నడవాలని పిలుపునిచ్చారు చరిత్ర మరువని నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... మండల నాయకులతోపాటు.. మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి సిద్దులు ముదిరాజ్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## యూకేలో వినాయక నిమజ్జనం.. ఇద్దరు హైదరాబాద్ యువకుల మృతి!.



రాజేంద్ర నగర్,సెప్టెంబర్02(నేటి శుభోదయ): ఉన్నత చదువులకు యూకే వెళ్లిన ఇద్దరు హైదరాబాద్ యువకులు అక్కడి రోడ్డు ప్రమాదంలో మరణించారు.లండన్లో వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా రెండు కార్లు ఢీకొన్నాయి.ఈ ఘటనలో నాదరులు చెందిన చైతన్య (22),ఉప్పల్కు చెందిన రిషితేజ (21) ప్రాణాలు కోల్పోయారు.తెలుగు రాష్ట్రాలకు చెందిన మరో ఐదుగురికి గాయాలయ్యాయి.వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## శాశ్వతంగా ప్రజల హృదయాలలో... వైయస్సార్

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఘన నివాళి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 02:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ గ్రామంలో, అనంతరం, అల్మాస్ గూడ వైఎస్ఆర్ పార్క్ లో కాంగ్రెస్ పార్టీ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డా. వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వై ఎస్ ఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోయారన్నారు. ఆయన చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు పేదల సంక్షేమం పట్ల వారు అందించిన ప్రోత్సాహం, ఆరోగ్య శ్రీ, 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయేలా చేశాయన్నారు. మనమంతా ఆయన ఆలోచనలను సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం కర్తవ్యం గా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, విచార్ విభాగ్ ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, బోయపల్లి వెంకటరెడ్డి, నవారు మల్లారెడ్డి, మల్గరి శ్రీధర్ రెడ్డి, వినోద్ నాయక్ , గట్టు బాలకృష్ణ, రామిడి రామకృష్ణారెడ్డి, బొల్లపల్లి కుమార్, వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, ఇక్కె శ్రీనివాస్, నరహరి గౌడ్, వంగేటి కొండల్ రెడ్డి, సంరెడ్డి గోవింద్ రెడ్డి, యాదయ్య, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వై.ఎస్.ఆర్ అభిమానులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళా సంఘాలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పాల్గొనడం జరిగింది.



## నేడు మహానేత డాక్టర్" వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే మా ఘన నివాళులు



నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పల్నాడు జిల్లా వినుకొండ : నేడు దివంగత నేత పేదలపాలిట పెన్నిధి, అపరభగీరదుడు వైయస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వినుకొండ పట్టణంలో వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు దివంగత నేత డాక్టర్" వైయస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పి ఏ సి మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు వారితో పాటు, మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

### బొల్లా బ్రహ్మనాయుడు గారు మాట్లాడుతూ:



కూటమి ప్రభుత్వంలో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన యూరియా ఎరువులు కూడా కేవలం టీడీపీ నేతలకే పరిమితం అయింది. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది, గతంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో రైతులకు మేలు చేసి పుష్కలంగా యూరియా అందించాము. కూటమి ప్రభుత్వంలో యూరియా లేదు విత్తనాలు లేవు, రైతులు పంటలు రాక కష్టాలు పడుతున్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులను అన్ని విధాలుగా అదుకున్నాం. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం తప్ప ఈ కూటమి ప్రభుత్వం ఏమి చేయడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి సూపర్ సిక్స్ అనే అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు రానున్న రోజుల్లో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటానికి అందరం సమష్టిగా కలసి పని చేసి మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రి చేద్దాం అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో గెలుపు కోసం చంద్రబాబు గారి కుమారుడు లోకేష్ అనేక హామీలు ఇచ్చినా, అవి ఇప్పటికీ నెరవేర్చని పరిస్థితి ఉంది. అమరావతి రైతులను మళ్లీ మోసం చేసే ఆలోచన చంద్రబాబు నాయుడు చేస్తున్నారు. పేద ప్రజలకు స్వేచ్ఛ లేకుండాపోయింది అని గత ప్రభుత్వంలో వినుకొండ పట్టణంలో మంజూరు అయిన వంద పడకల ఆసుపత్రిను నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని, అలానే ఎన్ఎస్‌పి స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారులకు నాలుగు లక్షలకే ఇస్తామని నమ్మపలికి నేడు దాని ఊసే లేకుండా ఉన్నారని ఇక్కడ ఉన్న చిప్ విప్ ఆంజనేయులు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులమీద పెట్టిస్తున్న అక్రమ కేసులమీద ఉన్న శ్రద్ధ వినుకొండ నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వం చీఫ్ విప్ జీవి





నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పలనాడు జిల్లా వినుకొండ : జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను వినుకొండ కూటమి నాయకులు ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ముందుగా వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు



అలాగే ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. మార్కాపురం రోడ్ లోని వంగవీటి రంగా విగ్రహం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బడుగు బలహీన వర్గాలను ప్రజల కోసం పనిచేసే పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు జనసేన నాయకులు కొణిజేటి నాగ శ్రీను , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల లో స్త్రీ శక్తి విజయోత్సవ సభలో హోంమంత్రి అనిత ప్రసంగం



పల్నాడు జిల్లా : నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పల్నాడు జిల్లా పిడుగురాళ్ల :నారాలోకేష్ యువగలం ఇదే పల్నాడు గడ్డ పై ప్రారంభించారు.. మూడు తరాల నాయకులతో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పని చేశారు. ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను వైసీపీ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టారు. స్త్రీ ని ఒక ఆట బొమ్మగా చూడకూడదు అని ఉచిత బస్సు కి స్త్రీ శక్తి అని పేరు పెట్టారు. మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు తీసుకోవచ్చారు.. వైసీపీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను జైల్ లో పెట్టి ఇబ్బందులకు గురి చేశారు. వైసీపీ ప్రభుత్వం అంటే గుర్తొచ్చే మాటలు ఇసుక లిక్కర్ మాఫియా బాబాయి గొడ్డలి పోటు. మహిళలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు.. అసెంబ్లీలో ఎన్టీఆర్ కూతరు ని అవమానించారు. అప్పటి నుండి జగన్మోహన్ రెడ్డి పతనం స్టార్ట్ అయ్యింది.. రాజకీయంగా మచ్చ లేని వ్యక్తి చంద్రబాబు నాయుడు ను 53 రోజులు జైల్ లో పెట్టి ఇబ్బందులు పెట్టారు. 2024 ఎన్నికల్లో మహిళలు పెద్ద ఎత్తున జగన్మోహన్ రెడ్డికి బుద్ది చెప్పారు

## ఉత్తమ సీడ్ ఆర్గనైజర్ అవార్డు అందుకున్న దొడ్డ బాలాజీ



ముత్తారం:నేటి శుభోదయ-02: ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సింజంట సీడ్ ఆర్గనైజర్ దొడ్డ బాలాజీ ఉత్తమ ఆర్గనైజర్ గా అవార్డు అందుకోవడం జరిగింది. హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో సింజంట సీడ్ కంపెనీ వారు నిర్వహించిన కార్యక్రమంలో దొడ్డ బాలాజీకి ఉత్తమ ఆర్గనైజర్ గా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, రైతుల సహకారంతోనే ఇది సాధ్యమైందని,ఈ విజయం మా రైతులదని రైతాంగానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): మండల కేంద్రంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వై గిరి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరి యాదవ్ మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ ,పథకాలు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని కొని ఆడినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి,ఎన్నం శ్రీకాంత్ రెడ్డి,ఎడమ విజయ్ రెడ్డి, ఎదిరి నాగేష్ ,మంచె వెంకటయ్య ,కోడిపర్తి శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఐలాపురం హరీశ్వర్ రెడ్డి, రాఘవేందర్, నిరంజన్, భోదనంపల్లి యాదగిరి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## 44 వ డివిజన్ లో అన్న ప్రసాద వితరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 44 వ డివిజన్ లో అన్నదాన వితరణ జరిగింది. ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆరోవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ సర్పంచ్, మాజీ కార్పొరేటర్ పాలెపు సత్యనారాయణ ( సత్యం) అక్కమ్మ ల సౌజన్యంతో డాక్టర్ పాలెపు వెంకట్ లాలు సహకారం తో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం నగరం ఎంతో అభివృద్ధి చెందుతోంది అని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అందంగా ఖమ్మం నగరానికి నూతన శోభను సంతరించుకునే విధంగా అభివృద్ధి చేయడానికి ఎంతో మేలు చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మంత్రి తుమ్మల అభిమానులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మల్లేపల్లి బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధాలతో వినాయకుని నిమజ్జనం



కాకినాడ జిల్లా, జగ్గంపేట సెప్టెంబర్ 2 నేటి శుభోదయ: జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిలబెట్టిన వినాయకునికి ఐదు రోజు పూజలు అందుకుని నిమజ్జనానికి అంఘా రంగా వైభోగంగా ముస్తాబు చేసి బ్యాండు బజాలతో. బాణా సంచులు కలుస్తూ భక్తి శ్రద్దాలతో మల్లేపల్లి లొ ఉన్నటువంటి నాలుగు పేటలో ప్రతి విధులు ట్రాక్టర్ పై వినాయకుని ఊరేగించారు. భక్తులు వినాయకుని కానుకలు సమర్పించి. వినాయకున్ని ధర్శించుకున్నారు అనంతరం మల్లేపల్లి గ్రామ శివారున ఉన్నటువంటి పోలవరం పుష్కర కాలువ వద్ద నిమజ్జనం చేశారు ఎటువంటి అవాంఛానియా సంఘటనలు జరగకుండా జగ్గంపేట సీఐ వైర్ కె శ్రీనివాస్ మరియు గండేపల్లి ఎస్ ఐ శివ నాగబాబు ఆధ్వర్యంలో గండేపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి పలు గ్రామాలలో వినాయకులను భారీ బందోబస్తే ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమలు నిర్వహించారు

## పామాయిల్ రైతుల ప్రయోజనాలపై హామీ ఇస్తూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర మంత్రి లేఖ

**ఆంధ్ర ప్రదేశ్ రైతుల ప్రయోజనాలు కాపాడుతాం : ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర వ్యవసాయ మంత్రి లేఖ. ఫలించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తులు**

**క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై కస్టమ్ డ్యూటీ తగ్గించవద్దని కోరుతూ కేంద్ర వ్యవసాయ మంత్రికి ఏలూరు ఎంపీ లేఖ స్పందిస్తూ ఎంపీకి స్వయంగా లేఖ రాసిన కేంద్ర వ్యవసాయ మంత్రి**

**పామాయిల్ ధరల విషయంలో ఏపీ రైతులు నష్టపోకుండా చూస్తామన్న కేంద్ర మంత్రి**



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::: క్రూడ్ పామ్ ఆయిల్ ధరల విషయంలో ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుంటామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. క్రూడ్ పామ్ ఆయిల్ (సిపిఓ) దిగుమతులపై కస్టమ్ డ్యూటీ తగ్గించకుండా కొనసాగించాలని, ఆయిల్ పామ్ సాగు, రైతులకు సరైన ధరలు లభించేలా చూడాలని కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ ఏలూరు ఎంపీకి కేంద్ర మంత్రి లేఖ రాశారు. ఈసందర్భంగా లేఖలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వంపై కేంద్ర మంత్రి ప్రశంసలు కురిపించారు. దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో 2.58 లక్షల హెక్టార్లలో పామ్ ఆయిల్ సాగు జరుగుతోందనీ, ఇది దేశీయంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచి, స్వావలంబన సాధించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి దోహదం చేస్తుందని కేంద్ర మంత్రి అభినందించారు.

### రైతులకు సహకారం భవిష్యత్ దృష్టి

కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రోగ్రాం కింద విత్తనాలు, నాణ్యమైన మొక్కలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రాసెసింగ్ యూనిట్లు మొదలైన వాటిని అందించి ప్రోత్సహిస్తోందన్నారు. ఈ మిషన్ కింద ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో 73,794 హెక్టార్లు మాత్రమే కవరయ్యాయని, కానీ కేంద్ర ప్రభుత్వ లక్ష్యం 1.12 లక్షల హెక్టార్లని, కాబట్టి ఇంకా విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

### కస్టమ్ డ్యూటీ అండ్ ఎగుమతి, దిగుమతి

క్రూడ్ పామ్ ఆయిల్ వంటి వస్తువులపై కస్టమ్ డ్యూటీలు సమయానుసారంగా, మంత్రిత్వశాఖల సమీక్షల ఆధారంగా నిర్ణయిస్తామని, ఆ సమయంలో ?రైతుల ప్రయోజనాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కి రాసిన లేఖలో కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. దేశం దిగుమతులపై అధికంగా ఆధారపడకుండా, స్వదేశీ ఉత్పత్తిని పెంచడం ఒక్కటే ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారమని, ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తూ కలిసి పనిచేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

## కాలేశ్వరంపై సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటు

- ఘోష్ నివేదికను పక్కనపెట్టి సిబిఐకి అప్పగించడంలో ఆంతర్యం ఏమిటి?
- తెలంగాణ అపర భగీరథుడు కేసీఆర్ ను బదునాం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర
- పల్లె ప్రజలకు మంచినీళ్లు ఇచ్చింది తప్పా?
- బీడు భూములకు సాగునీళ్లు ఇవ్వడం నేరమా?
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రజలంతా కేసీఆర్ ని తలుస్తున్నారు,ఇది కేసీఆర్ గొప్పతనం
- రాష్ట్ర అభివృద్ధిని మర్చిపోయి రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపిన నేతపై నిందలు వేయడం కాంగ్రెస్ కే చెల్లింది
- కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దిక్కుమాలిన రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ మండిపాటు
- షాద్ నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన
- కాలేశ్వరం ప్రాజెక్టును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టిన నేతలు
- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసనలు తెలిపిన గులాబీ శ్రేణులు



షాద్ నగర్,సెప్టెంబర్02(నేటి శుభోదయ):తెలంగాణ బీడు భూములకు సాగునీళ్ళు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కేసు వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం షాద్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనలు తెలిపిన అనంతరం మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఘోష్ కమిటీ నివేదికను పక్కనపెట్టి,కేవలం కేసీఆర్ ను బదునాం చేయాలనే ఉద్దేశంతో,దిక్కుమాలిన,కుట్రపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన తెలంగాణ ప్రాంతం కేసీఆర్ పాలనలోనే ప్రగతి వైపు నడిచిందని చెప్పారు.పల్లె ప్రజలకు తాగునీలు ఇవ్వడం తప్పా? బీడు భూములకు సాగునీలనివ్వడం నేరమా? రైతులకు రైతుబంధు,రైతు బీమా వంటి పథకాలను అందించడం మోసమా ? అని ప్రశ్నించారు.దేశంలోని ఎక్కడలేని విధంగా రైతు సంక్షేమం కోసం,రైతు బాగు కోసం నిరంతరం శ్రమించి కాళేశ్వరం,పాలమూరు ఎత్తిపోతల వంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన గొప్ప నేత, తెలంగాణ అపర భగీరథుడు కెసిఆర్ అనే విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీని కాదని,రాజకీయ సిబిఐకి





అప్పగించడం దేనికి నిదర్శనమో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి చేయించిన కమిటీ పైనే వాళ్లకు నమ్మకం లేదని,నివేదికలో ఎలాంటి అక్రమాలు జరగలేదని విషయం తెలిపోవడంతో ఏం చేయాలో తోచక సిబిఐకి అప్పగించారని,ఈ తరహా చర్యలు తెలంగాణ రైతంగాన్ని అవమానపరచడమేనని అభిప్రాయపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలకు కనీస అవగాహన లేదని,బ్యారేజీలు,కాలువలు, ఆయకట్టు, రిజర్వాయర్లు, తూములు,ఎత్తిపోత,టీఎంసీలు,క్యూసెక్కులు,వరద జలాలు,నిఖర జలాలు, మిగులు జలాలు,నదులపై తెలంగాణ హక్కు వంటి అంశాల పైన కాంగ్రెస్ నేతలకు కనీస జ్ఞానం లేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్



ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయ తత్వంలను తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారని, సరైన సమయంలో సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు. నెల రోజుల నుంచి తెలంగాణ రైతులు ఎరువుల కోసం హరిగోస పడుతున్న కనీస చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపని రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఆలోచన చేస్తారా? అనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ సహకార యూనియన్ చైర్మన్ రాజవరప్రసాద్,జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, రాజ్యలక్ష్మి, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు,పీఏసీఎస్ చైర్మన్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న ఎస్సారెస్పీ కాలువలు

**పిచ్చి మొక్కలతో పెద్ద వృక్షాలతో దర్శనమిస్తున్న నీటి కాలువలు**

**నీరు రావటం లేదన్న నేపంతో అందిన కాడికి కలుపుకుంటున్న రైతులు**

**చిన్న సన్న కారు రైతులకు ఉపయోగకరంగా ఉంటున్నాయని దురుద్దేశంతో కాలువలను సైతం ఆక్రమిస్తున్న బడా రైతులు**

తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఖమ్మం రూరల్ తిరుమలాయపాలెం మండలానికి



సరిహద్దు గ్రామాలలో ఎస్సారెస్పీ కాలువలను సైతం తమ భూములలో కలుపుకొని కాలువలు లేకుండా చేస్తున్న పలువురు రైతులు. ఎస్సారెస్పీ కాలువలో చెట్లు పిచ్చి మొక్కలు బాగా



పెరగడంతో ఈ కాలువల ద్వారా రైతందానికి నీళ్లు అందటం లేదన్న నేపంతో తిరుమలాయపాలెం పిండిప్రోలు కొక్కిరేణి ఖమ్మం రూరల్ మండలం సీతారాంపురం గ్రామాలు తిరుమలాయపాలెం మండలం సరిహద్దు గ్రామాలు లో రైతులకు ఉపయోగపడే కాలువలలో చెట్లు దిట్టంగా పెరిగి నీరు ప్రవహించకుండా అడ్డంగా ఉన్నాయి .ఇదే అదును చూసుకొని రైతులు ఎట్లాగో కాలవల్ల నీళ్లు పారటం లేదని ఆ భూమిని కాలువలు పూడ్చేసి ఆ భూమిని తమ భూమిలో కలుపుకున్న వైనం దర్శనమిస్తుంది గత ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు ఉపయోగకరంగా ఉండాలని తపనతో ఆనాటి ప్రభుత్వాలు ఎస్సారెస్పీ నీళ్లను ఇప్పుడు అదే కాలువల ద్వారా పాలేరు రిజర్వాయర్ లిఫ్ట్ ఇరిగేషన్ భక్త రామదాసు ద్వారా నీటిని రైతులకు పంట కాలువల ద్వారా అందిస్తుంది. కానీ ఆ కాలువలలో ఇప్పుడు ప్రస్తుతం మీరు ప్రవహించే పరిస్థితి లేదు . పిచ్చి మొక్కలు తట్టమైన చెట్లతో కాలువలు దర్శనమిస్తున్నాయి ఇదే అదనగా చూసుకొని రైతులు ఆ కాలువలను సైతం అక్రమించుకొని తమ భూములలో కలుపుకొని కాలువలు లేకుండా చేస్తున్నారు. ఇదంతా చోద్యం చేస్తున్న ఎస్సారెస్పీ ఇరిగేషన్ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూసేది లేదు కాలువల పరిస్థితిలో పట్టించుకునే పరిస్థితి అంతకన్నా లేదు . అసలు తిరుమలయపాలెం మండలంలో ఇరిగేషన్ అధికారులు ఉన్నారా లేరా ఉంటే కాలువల పరిస్థితి ఇలా ఎందుకు తయారవుతుంది. ఏకంగా ఒక రైతు కాలువకు గండిపెట్టి చింతపల్లి పరిధిలో కాలవలో ముందుకు పోకుండా భూమిని ఆక్రమించి కాలువ భూమిని ఆక్రమించుకున్నాడు ఇంత జరిగినా గాని తిరుమలయపాలెం ఇరిగేషన్ అధికారులు ఎస్సారెస్పీ అధికారులు కానీ ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు వర్షపు నీరుతో కాలువల ద్వారా పోవాల్సిన నీరు పోకుండా పక్కన రైతుల పొలాలలో చేరి పంటలను నష్టానికి గురిచేస్తుంది . కాలువ భూమిని ఆక్రమించుకున్న రైతులు మందలిచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వ అధికారులను అడిగే పరిస్థితి అంతకన్నా లేదు . ఈ పరిస్థితిపై ప్రభుత్వ అధికారులు ఇరిగేషన్ అధికారులు స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ఇరిగేషన్ అధికారులు స్పందించకపోతే ఉన్న కాలువలకు కూడా రైతులు పెసరపెట్టే పరిస్థితి ఉన్నది . ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు



స్పందించి కాలువలను ఆక్రమించిన రైతులపై చర్యలు తీసుకోవాలని కాలవలలో పెరిగిన దట్టమైన చెట్లను పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నం చేయాలని ఇప్పుడు వర్షాలు పడుతున్నాయి కాబట్టి రైతులకు నీరు అవసరం లేకుండా చూ కానీ మరో రెండు నెలలు పోతే రైతులకు ఈ కాలువల ద్వారా నీరు చాలా అవసరం ఉంటుంది దానిని దృష్టిలో పెట్టుకొని అయినా ఇరిగేషన్ అధికారులు కాలువలకు మరమ్మతులు చేపించి రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుచున్నారు.

## భారత రాష్ట్ర సమితి నాయకులపై న్యాయ సమ్మతం కాని పి.సి ఘోష్ ఇచ్చిన నివేదిక చెల్లనే చెల్లదు



రాజేంద్రనగర్,సెప్టెంబర్02(నేటి శుభోదయ): భారత రాష్ట్ర సమితి-మణికొండ మునిసిపాలిటీ కుటుంబ సభ్యులకు 14 సంవత్సరాల నిరంతర పోరాటంతో స్వరాష్ట్రాన్ని సాధించి,తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు ప్రగతి పథంలో ముందుకు సాగించి,గత 2 సంవత్సరాలుగా ధీటైన ప్రధాన ప్రతిపక్షంగా ముఖ్య పాత్ర వహిస్తున్న భారత రాష్ట సమితి నాయకులపై న్యాయ సమ్మతం కాని పి.సి ఘోష్ ఇచ్చిన నివేదిక చెల్లనే చెల్లదని,ఈ విషయమై స్పందిస్తూ,ప్రతి పక్షాన్నీ నిర్వీర్యం చేయడానికి,అణచి వేయడానికి చేసే ప్రయత్నంగా సి.బి.ఐ ఎంక్వైరీ వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పార్టీ పెద్దలూ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం రోజున మర్రిచెట్టు కూడలిలో స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ నేతృత్వంలో సీనియర్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకురాళ్ళు,కార్యకర్తలు అందరూ కలసి కట్టుగా పి సి ఘోష్ నివేదిక చెల్లదని,నీటి వనరులను కాపాడుకొంటమని,తెలంగాణ అభివృద్ధికి తోడ్పడతాయని నినాదాలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలు,కుతంత్రాలకు నిరసనగా కార్యక్రమం చేపట్టడం జరిగినదన్నారు.

## బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ని.. కలిసిన కలకోటి రామన్న

### తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి రామన్న



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02':) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో... బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ కి తెలంగాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి రామన్న బందల యాదగిరి, పంతజాల భవాని,అల్వాలాల వెంకన్న, మల్లేష్, నర్సింగ్ రావు,ఎసుపాదం తదితరులు పాల్గొన్నారు

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ నాయకత్వంలో కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందటం నేటికీ 16 సంవత్సరాలు కావస్తుందని ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో నిరుపేదలకు ఆరోగ్యశ్రీ రైతులకు ఉచిత విద్యుత్ మహిళలకు అభయ హస్తం రైతులకు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయన ఒక్కడికే దక్కుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్, పత్తి నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుగులోత్ మోహన్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మోహన్ షేక్ మదార్ డీలర్ ,సైదా ,కిరణ్ నాగులు తదిదరులు పాల్గొన్నారు.

## వైరా వ్యవసాయ మార్కెట్ లో మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు



వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా వ్యవసాయ మార్కెట్లో తెలంగాణ రైతు సంఘం బృందం వ్యవసాయ మార్కెట్ ఆవరణ లో ఉంచిన పెసలు ను రైతులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ ఆగస్టు రెండో వారం నుండి కురిసిన వర్షాలకు ఖరీఫ్ సీజన్లో వందలాది ఎకరాల్లో పెసర పంట కోయకుండా పోయింది అని, అరకొర గా రైతులు చేతికి వచ్చిన పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు మార్క్ ఫెడ్ చేయకపోవడం వల్ల ప్రవేట్ వ్యాపారులు క్వింటాలుకు రూ 4 వేల నుండి 5 వేల రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రం ప్రారంభమైతే కనీసం మద్దతు ధర క్వింటాలుకు 8800 రైతులకు లభించే అవకాశం ఉందని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని కోరారు అదేవిధంగా కోతకు పనికి రాకుండా పోయిన పెసర పంట కు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి నర్సయ్య,కొమ్ముసి శ్రీనివాసరావు, జాలాది గోపాల్ రావు, కామినేని రవి,చిత్తారు మురళి, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీడు భూముల్లో నీళ్లు పారించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే సీబీఐ కేసులా..? సిగ్గు సిగ్గు: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### “సీఎం డౌన్ డౌన్” నినాదాలతో మారుమోగిన బాలాపూర్ చౌరస్తా



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో.... మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... బీడు భూముల్లో నీళ్లు పారించి కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే సిబిఐ కేసులు సిగ్గు సిగ్గు అని రేవంత్ సర్కార్ ను దుయ్యబట్టారు కాళేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి బాలాపూర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పాదయాత్రగా జయశంకర్ సార్ విగ్రహం వరకు వెళ్లి పూలమాలలు సమర్పించి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, “తెలంగాణను పచ్చని గద్దగా మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ప్రజల ముందుంచి బహిర్గతం చేస్తాం” అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ హిమ్మతం శ్రీధర్, చిలకమర్రి నరసింహ, మురుకుంట్ల అరవింద్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అరకల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి మండలంలో ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు






నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పల్నాడు జిల్లా కారంపూడి: పల్నాడు జిల్లాలో కలెక్టర్ పి. అరుణ్ బాబు మంగళవారం కారంపూడి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సదుపాయాలను, వైద్యుల సేవలని పరిశీలించి, సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు సాధారణ ప్రసవాల అయ్యేలా కృషి చెయ్యాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిపట్ల సానుకూల ధోరణితో వ్యవహరించాలని అన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరస్వామి



ఖమ్మం, నేటి శుభోదయ ::: బాల్య వివాహాలు నిర్వహించడం ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరాస్వామి పేర్కొన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన కొరకై రూపొందించిన సైన్ బోర్డ్ ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను రూపుమాపడానికి ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ఎయిడ్ సంస్థను వారి కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. సైన్ బోర్డులను తమ ఆధ్వర్యంలో నిర్వహించే ఆలయాల వద్ద అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు రాతపూర్వక ఆదేశాలను జారీ చేశారు. ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని పురోహితులకు ఆలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. లేనియెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఖమ్మం జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ లు చేపిస్తూ ప్రజలను బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా బాలల జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నామని ఎన్నో అనర్థాలకు ఇది దారితీస్తుందని అన్నారు. బాల్ వివాహముక్తుభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే మన అందరి లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, వి రాజేష్, సహాయ కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బచ్చోడు తండా గ్రామపంచాయతీకి ఎప్పుడూ తాళం

### నిర్లక్ష్య కార్యదర్శిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు తండా గ్రామంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. భారీ వర్షాల కారణంగా రోడ్లు చెరువులను తలపించేలా మారి, డ్రైనేజీలు పూర్తిగా మూసుకుపోవడంతో గ్రామం చెత్తలో మునిగిపోయింది. ప్రతిచోటా మురుగు పేరుకుపోవటం, దోమలు విపరీతంగా పెరిగిపోవటం గ్రామ ప్రజల జీవనానికి పెద్ద ముప్పుగా మారింది.



గతేడాది డెంగ్యూ వైరస్ తీవ్రంగా వ్యాపించి గ్రామం వణికించగా, ఈ ఏడాది కూడా అదే పరిస్థితి పునరావృతం కానున్నదన్న భయం ప్రజల్లో నెలకొంది.గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎప్పుడూ తాళం వేసి ఉండటం, గ్రామ కార్యదర్శి ఎప్పుడూ కనిపించకపోవటం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. శుభ్రతా కార్యక్రమాలు నామమాత్రంగానే జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి



ఆటలాడుతున్న ఈ కార్యదర్శిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తండావాసులు గట్టిగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో శుభ్రత, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ప్రత్యేక చర్యలు లేకపోతే ప్రజల జీవన స్థాయి పూర్తిగా ప్రమాదంలో పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చాలి. ఉన్నత అధికారులు నిర్లక్ష్య కార్యదర్శి పై గట్టి చర్యలు తీసుకోవాలని ఘాటుగా హెచ్చరిస్తున్నారు.

## బగ్గుమన్న మహేశ్వరం... రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### తెలంగాణ నది జలాలను పక్క రాష్ట్రాలకు తరలించే ప్రయత్నం ఆంగోతురాజు

### సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసివేయడమే



( నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అంగోత్ రాజు మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు . సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం.. కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మహేశ్వరంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు.తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి,కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది... సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా. ప్రాజెక్టును మూసేయడమే....నిన్నటిదాకా





సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు..... తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలి....లేదంటేమున్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని.... బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదని... ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే గురించి పట్టించుకునే వారే కరువయ్యారన్నారు... కాడమోని ప్రభాకర్ పిఏసిఎస్ డైరెక్టర్ మహేశ్వరం మండలం

### మహబూబాబాద్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ

# హాస్టల్ భవనం శుభారంభం

### మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ ప్రధాన అతిథులు



ఖమ్మం, మహబూబాబాద్, నేటి శుభోదయ ::: మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి





పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు, విద్యాసంస్థల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ అమలవుతోందని చెప్పారు. జిల్లాకు ఇప్పటికే 18 టన్నుల యూరియా చేరిందని, ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి



అదనపు యూరియా కోటా సాధించేందుకు మంత్రివర్గ బృందం త్వరలో ఢిల్లీ వెళ్లనుందని వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించడం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని స్పష్టం చేశారు.

## దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కు ఘన నివాళులు

### చెరగని చిరునవ్వుతో పాలన అందించిన ప్రజా బాంధవుడు వైయస్సార్

### పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం



ముత్తారం,:నేటి శుభోదయం-02: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ వర్ధంతి వేడుకలు ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి మండల కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య లు మాట్లాడుతూ పేద సామాన్య వర్గాల కోసం వైయస్సార్ చేసిన సేవలను గుర్తు చేశారు.ముఖ్యంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తుత ఐటి,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ క్యాబినెట్ లో ప్రభుత్వ విప్ గా కొనసాగే సమయంలో టేలాండ్ ప్రాంతం గా ఉన్న ముత్తారం మండలాన్ని శ్రీ పాద ఎల్లంపల్లి ద్వారా రెండు టీఎంసీల నీటిని ముత్తారం మండలానికి శుక్రవారంపల్లి రిజర్వాయర్ ద్వారా కేటాయించి ముత్తారం మండల రైతాంగాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత వైయస్సార్ మరియు మంత్రి శ్రీధర్ బాబుకు దక్కుతుందని అన్నారు.వైయస్సార్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని చెరగని చిరునవ్వుతో పాలన అందించిన ప్రజా బాంధవుడు వైఎస్సార్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొలినేని బుచ్చంరావు,జాగిరి సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్,బీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్,కేశనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్,ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు,ఆయా గ్రామ మాజీ సర్పంచులు సతీష్, వకులారాణి శంకర్,మాజీ మల్యాల రాజయ్య,వార్డ్ మెంబర్లు,కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి,తాళ్లపల్లి కుమార్,రాపెల్లి రాజయ్య,అంబటి చంద్రమౌళి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఈనెల 8న కందుకూరుకి మందకృష్ణ మాదిగ రాక

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి.. బక్కని రవి మాదిగ

### వికలాంగులకు 6000 వితంతులకు 4000 వేల రూపాయలు ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రవి మాదిగ

### గత ఆరు సంవత్సరాల నుండి భర్తలను కోల్పోయిన.. వితంతులకు ఇప్పటికీ ఆసరా పింఛన్లు రావడం లేదు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కేంద్రంలో.. రఘుపతి కాంప్లెక్స్ లో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగమాట్లాడుతూ. కందుకూరు మండలానికి. 8 తేదీన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది వికలాంగులు 6000. వృద్దులు 4000. వితంతువులకు 4000 పె పెంచాలని డిమాండ్తో మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వికలాంగుల 6000 వేలు ఇస్తామని వృద్ధులకు వితంతువులకు 4000 ఇస్తామని 20 నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఇవ్వకపోవడానికి నిరసిస్తూ కందుకూరు మండల కేంద్రంలో వికలాంగులు వృద్దులు వితంతువుల పింఛన్దారుల మహాసభ నిర్వహిస్తున్నాం కాబట్టి మహేశ్వరం మండలం నుండి ప్రతి గ్రామం నుండి వికలాంగులను వృద్ధులను వితంతువులను తరలించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి నడుక్కూడా అర్జున్ మాదిగ వర్కల కుమార్ మాదిగ పెండ్యాల మల్లేష్ మాదిగ యాదయ్య మాదిగ విజయ్ మాదిగ సురేష్ మాదిగ రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# జన హృదయ నేత వైయస్సార్

### పేద ప్రజల ఆపద్బాంధవుడు.



ఏన్కూరు ,నేటి శుభోదయం:: దశాబ్ద కాలం గడిచిన చెరగని ముద్ర వేసుకున్న జన హృదయ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొనియాడారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ని పురస్కరించుకొని ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... నేటికీ పేదల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప నాయకుడు ఎవరైనా ఉన్నారంటే రాజశేఖర్ రెడ్డి మాత్రమే అని స్పష్టం చేశారు.



పేదల కోసం ఆరోగ్యశ్రీ ,108. విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని , పేదల కు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనదే అని కొనియాడారు, ఆయన చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు ఆయనను అంతగా ఆదరణ పొందాయి కాబట్టి ఈనాటి వరకు రాజశేఖర్ రెడ్డి పేదల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో గెలిపించిన ఘనత దక్కించుకున్నారని గుర్తు చేసుకున్నారు . నేటికీ పేదవారికి ఆరోగ్యశ్రీ, 108 సౌకర్యాలు ఉన్నాయి అంటే దానికి వైయస్సార్ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్, కొప్పుల ప్రభావతి రెడ్డి, మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్ ,మేడ ధర్మారావు, భూక్య లాలు, చందులాల్ పూర్ణ కంటి మైసరావు, వాసిరెడ్డి సత్యనారాయణ మజీద్, నాగరాజు, గిద్ద గిరి సత్యనారాయణ, కట్టా సత్యనారాయణ, లెనిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని నామస్మరణతో విజయం సిద్ధిస్తుంది



### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### పలు వినాయక మండపాలలో పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాలు:ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్ నగర్,సెప్టెంబర్02(నేటి శుభోదయ): విఘ్నేశ్వరుని నామస్మరణతో విజయం సిద్ధిస్తుందన్నారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి.షాద్ నగర్ పట్టణంలోని పలు కాలనీలలో,కొత్తూరు తండా వినాయక మండపాలలో పూజా మరియు అన్న ప్రసాద కార్యక్రమాలలో పాల్గొన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాండురంగ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ పిల్లి శారదా శేఖర్,జూపల్లి కౌసల్య శంకర్,శ్రీనివాస్ గౌడ్,మానస యాదగిరి,పాలమకుల చెన్నయ్య,కొత్తూరు కౌన్సిలర్ సోమ్లా నాయక్,మాదారం నర్సిములు గౌడ్,నాయకులు రఘునాథ యాదవ్,ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్,చీపిరి రవి యాదవ్,అల్లాడ శేఖర్,నందారం అశోక్,ఉడుత శ్రీను,బిక్షపతి,మురళి యాదవ్,దినేష్ సాగర్,శివ చారి చెరుకు శివ,పాండు,పిల్లి సాయి,రవి,రామ్ నగర్ లడ్డు,గోపాల్ గౌడ్,వెంకటేష్,రాము,సాయి,శివ,రవి నాయక్,అంజి నాయక్,గుట్ట రాజు,అన్వారీ రాజు,రాజు ముదిరాజ్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం గడ్డపై.. కవితమ్మకు మద్దతుగా అభిమానులు

### ఏ గుర్తుతో పార్టీ పెట్టిన... మహేశ్వరంలో కవితమ్మకు అండగా ఉంటాం.. పల్నాటి నరేష్



నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.... జరుగుతున్న రాజకీయ పరిణామాలను బట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సమితి వ్యవస్థాపకుడు పల్నాటి నరేష్ మాట్లాడుతూ... మా నాయకురాలు అయినటువంటి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుని బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే.. తప్పకుండా కవితమ్మ ఎలాంటి నిర్ణయం తీసుకున్న .. మహేశ్వరం గడ్డపై పెద్ద ఎత్తున అభిమానులు తల్లి రావడం జరుగుతుంది పల్నాటి నరేష్ నేత తెలంగాణ జాగృతి నాయకులు

## కారంపూడి మండలంలో పలు , పాఠశాలలు అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు





నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పల్నాడు జిల్లా కారంపూడి: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి మండల కేంద్రంలో ఒప్పిచర్ల గ్రామంలోని మండలంలోని ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.





విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, పాఠశాలల్లో విద్యా బోధన నాణ్యంగా ఉండాలని, విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకి మధ్యాన్నం భోజనం ఆయన దగ్గరుండి క్షుణ్ణంగా పరిశీలించారు పాఠశాలలో వారితో మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన మెనూనే పక్కాగా అమలు చేయాలనీ, నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు.

## కారంపూడిలో ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికతనికి చేసిన జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు

### రైతులకు నాణ్యమైన, ఎరువులు యూరియా కొరత లేకుండా అందించండి





నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పల్నాడు జిల్లా కారంపూడి : పల్నాడు జిల్లా కారంపూడి కేంద్రంలోని కారంపూడి పట్టణంలో ఉన్న పలు ఫర్టిలైజర్ షాపులను గూడెం లను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు దీనిలో



భాగంగా రైతులకు నాణ్యమైన ఎరువులను , అందించాలని ఆయన అన్నారు అదేవిధంగా రైతులకు యూరియా అందుబాటులో ఉండాలని ఏ కొరత రారకుండా చూడాలని ఆయన సూచించారు తనిఖీల్లో భాగంగా రికార్డులను అతనికి చేశారు

## టీటీడీ గోసంరక్షణ శాల ఎక్స్పెర్ట్ కమిటీ మెంబర్ గా నియమితులైన తెలంగాణ గోరక్ష దాల్ ఫౌండర్ గోరక్ష ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ శ్రీ క్రిష్ణ గోసేవ ట్రస్ట్ కోటి శ్రీధర్





రాజేంద్రనగర్,సెప్టెంబర్02(నేటి శుభోదయ): హైదరాబాద్ కు చెందిన తెలంగాణ గోరక్ష దళ్ ఫౌండర్ ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ కోటి శ్రీధర్ కు తిరుమల తిరుపతి దేవస్థానం గోసంరక్షణ ఎక్స్పర్ట్ కమిటీ మెంబర్ గా నియమించడం జరిగిందన్నారు.మంగళ వారం ఉదయం తిరుపతి టీటీడీ కార్యాలయంలో టీటీడీ గోసంరక్షణ శాల డైరెక్టర్ కె.శ్రీనివాసులు చేతుల మీదుగా ఉత్తర్వుల పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా కోటి శ్రీధర్,గోరక్ష సభ్యులు టీటీడీ గోశాలను సందర్శించారు.ఎక్స్పెర్ట్ కమిటీ మెంబర్ గా నియామకమైన కోటి శ్రీధర్ మాట్లాడుతూ...కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తనకు ఈ అవకాశం కల్పించినందుకు టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు గోవిందుడికి ఇష్టమైన గోమాత సంరక్షణ కోసం టిడిపి గోసంరక్షణ రక్షణ శాల ఎక్స్పెర్ట్ కమిటీ మెంబర్ గా తను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను అని తెలియజేశారు.

## టిటిడి గో సంరక్షణ సెల్ ఎక్స్పర్ట్ కమిటీ సభ్యుడు కోటి శ్రీధర్ కు ఘన సన్మానం

### టిఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్



రాజేంద్ర నగర్,సెప్టెంబర్ 2(నేటి శుభోదయ): తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి)గో సంరక్షణ సెల్ ఎక్స్పర్ట్ కమిటీ సభ్యునిగా నియమితులైన కోటి శ్రీధర్ గారిని(టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ గారు ఘనంగా సన్మానించారు.గోవు సంరక్షణకు నిబద్ధతతో పనిచేస్తూ,గోమాత సేవలో తనదైన ముద్రవేసిన కోటి శ్రీధర్,ఈ అరుదైన బాధ్యతకు ఎంపిక కావడం గర్వకారణమని లక్ష్మీ నివాస్ ప్రశంసించారు.వారి నూతన పదవికి శుభాకాంక్షలు తెలుపుతూ,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు గోభక్తులు,సంస్థ ప్రతినిధులు,సమాజ సేవకులు పాల్గొన్నారు.గోమాత సేవలో అలుపెరగని కృషి చేసే ప్రతి వ్యక్తికీ ఇదొక ప్రేరణగా నిలుస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్ అంటే ఒక ప్రభంజనం

- పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు
- భారతదేశంలోనె జీరో పాలిటిక్స్ చేస్తున్నా ఏకైక పార్టీ జనసేన, ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్
- దేశ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం
- నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం
- షాద్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు, అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్
- షాద్ నగర్ లో ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమం సేవా కార్యక్రమాలతో హోరెత్తించిన జనసేన శ్రేణులు



















షాద్ నగర్,సెప్టెంబర్02(నేటి శుభోదయ):పవన్ కళ్యాణ్ అంటే ఒక ప్రభంజనమని పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు దేశ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం నీతి,నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని షాద్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు,అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో రాజు నాయక్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అశ్రఫ్ పాల్గొన్నారు.కేక్ కట్ చేసి జనసేన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,మెగా అభిమానులకు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు.జనసేన శ్రేణుల తో రక్తదాన శిబిరం నిర్వహించి సుమారు 100 మంది రక్తదానం చేశారు.అనంతరం మలయాళ స్వామి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ జనసేన పార్టీ 21 సీట్లకు గాను 21 సీట్లు గెలిచి 100% స్ట్రైక్ రేటు సాధించి విజయకేతనం ఎగరవేసే విధంగా చేసి దేశరాజకీయ నాయకులను ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేసిన దమ్మున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. భారతదేశంలోనే జీరోపాలిటిక్స్ చేస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ,ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. రాబోయే రోజులలో షాద్ నగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ ని బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. అన్ని దానాల కన్నా రక్తదానం,అన్నదనం ఎంతో గొప్పదని అన్నారు.సేవ కార్యక్రమాలు చేయాలంటే ఒక్క మెగా ఫ్యామిలీ అభిమానులకు,జనసేన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు మాత్రమే సాధ్యమని అన్నారు.అశ్రఫ్ మాట్లాడుతూ..పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో ఆయన అడుగుజాడల్లో సేవకార్యక్రమాలు నిర్వహిస్తామని,షాద్ నగర్ నియోజకవర్గం లో జనసేన పార్టీ విజయకేతనం ఎగరవేసే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అశ్రఫ్,దాసరి శ్రీశైలం,కొర్ర శంకర్ నాయక్, అరవింద్ లింగం నాయక్ రాజు నాయక్,రామక్రిష్ణ, శివ,నాని,శ్రీనివాస్,మహేష్,నరేష్ యాదవ్,అమర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్

### నిరసనగా భారీ స్థాయిలో రోడ్డెక్కిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

### కాలేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు, అక్రమ కేసులు

### కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖమ్మం జెడ్ పి సెంటర్లో బిఆర్ఎస్ భారీ నిరసన, ధర్నా, రాస్తారోకో













ఖమ్మం, అక్షిత మీడియా ::: కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కమిషన్ల పేరుతో, ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్ను బద్నాం చేస్తే ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని, అదేవిధంగా సిబిఐ పేరుతో బిజెపి-కాంగ్రెస్ లు కుట్రచేసి మా అగ్రనేత కెసిఆర్ ను టచ్ చేస్తే చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్ ఆర్.జె.సి. కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, టేకులపల్లి ఎఫ్.ఎస్.సి.ఎస్ చైర్మన్ బిరెడ్డి నాగచంద్రారెడ్డి లు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం ఖమ్మం జెడ్.పి సెంటర్లో పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో రోడ్డెక్కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళు పోరాడి సాధించిన గౌరవం కెసిఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్లు పాలించినా తలాపున గోదారి పారుతున్న తెలంగాణ రైతులకు నీటి చుక్క ఇవ్వలేదు కానీ కేసీఆర్ రైతుల కోసం ప్రాణం పెట్టి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించారన్నారు. ఆ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రారంభ దశ నుండే కుట్రలు చేస్తోందన్నారు. ఇప్పుడు సీబీఐ పేరుతో కేసీఆర్ ని టార్గెట్ చేయడం చూస్తే బీజేపీ-కాంగ్రెస్ కలిసి తెలంగాణపై దాడి చేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రజలు వీరి కుట్రలను ఏ మాత్రం సహించరు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నాం" అని హెచ్చరించారు. ఈ సందర్భంగా పి.సి. గోష్ ఇచ్చిన నివేదికను చించి చెత్త బుట్టలో వేశారు. కొద్దిసేపటికే పోలీసులు బలవంతంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి టూ టౌన్, వన్ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ కుమార్ , నగర కార్పొరేటర్లు మక్బూల్, దాదే అమృత, అల్లా రోస్లీనా, తోట గోవిందమ్మ, రామారావు, శీలంశెట్టి రమా వీరభద్రం, కూరాకుల వలరాజు, దండా జ్యోతి రెడ్డి, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, తోట ఉమారాణి వీరభద్రం, ముక్కాల కమల రాజేష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్, మాజీ మంత్రి అజయ్ కుమార్ పిఎ కిరణ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, బిఆర్ టి యు కార్మిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే



ఏన్కూర్, నేటి శుభోదయం:: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఏన్కూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ అన్నారు. మంగళవారం సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ..... చట్టసభల్లో కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బీసీలను గౌరవిస్తూ , ప్రాధాన్యత కల్పిస్తూ ఉందని ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బిల్లు తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఆయన అన్నారు .ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భ టి విక్రమార్క , రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు బుధవారం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో జరిగే బహిరంగ సభ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్ ,కొప్పుల ప్రభావతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, ముక్తి వెంకటేశ్వర్లు, మేడ ధర్మారావు, భూక్య లాల్, వాసిరెడ్డి సత్యనారాయణ, సక్రు నాయక్, చందులాల్, పూర్ణ కంటి మైస రావు, మజీద్, జెర్రిపోతుల సుందరం, గిద్దగిరి సత్యనారాయణ, కట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం



రాజేంద్రనగర్,సెప్టెంబర్02(నేటి శుభోదయ): ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.దీనితో పాటు, ఆగ్నేయ బంగాళాఖాతం వరకు కొనసాగుతున్న రుతుపవన ద్రోణి ప్రభావం కూడా భారీ వర్షాలకు కారణమవుతోంది.భారీ వర్షాలకు ఈ జిల్లాలకు ఆరెంజ్అలర్ట్జారీ ముఖ్యంగా నేడు (మంగళవారం), బుధవారం రోజుల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 10 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి,కరీంనగర్,ఖమ్మం,మహబూబాబాద్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మంచాల శేఖర్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 2: మంగళవారం ఎలిమినేడు గ్రామంలో సీఎం సహాయనిది పేదలకు ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఎలిమినేడు గ్రామానికి చెందిన,జుట్టు రాములు 40000,ఈక్కే నాగరాజు 24000,సల్తానీ భాష 20000,బుట్టి యాదమ్మ 30000,సీఎం రిలీఫ్ ఫండ్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల నిరంజన్ రెడ్డి, పట్నం బీరప్ప,జంగయ్య ,గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి,ఆర్క సురేష్ ,రాయబండి శ్రీను,ఆర్క బలరాం,గజ్జల శివశంకర్,కొత్త హనుమంతు,ఆర్క మహేష్,కోట్టంల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐడిఓసి కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు

### జేఎస్ బిపి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మంథని / భూపాలపల్లి, సెప్టెంబర్-02 (నేటిశుభోదయ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని ఐడిఓసి కార్యాలయంలో మంగళవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించార. కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి మట్టి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అందరికీ వినాయకుని ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతు... పర్యావరణరహిత గణేశులనే ప్రతిష్ఠించుకోవాలని, జిల్లా ప్రజల శుభకార్యాలు సదా సఫలమయ్యేలా గణనాయకుడి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నాలు తొలగి ప్రజలు సుఖ శాంతులు, సౌభాగ్యాలతో విరాజిల్లాలని, అభివృద్ధిలో జిల్లా రోల్ మోడల్ గా నిలవాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, సిపిఓ బాబూరావు, సి సెక్షన్ ఎఓ ఎన్ శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్, ఐడిఓసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు

### టీపీసీసీ రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివకుమార్.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 2: తురకయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోనిది,తెలుగువారి గుండెల్లో చిరకాలం కొలువుండే రైతుబాంధవుడు. ఆరోగ్యశ్రీ ప్రదాత.చెరగని చిరునవ్వుల మరపురాని మహానేత.. స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి.16వ వర్ధంతి సందర్భంగా పవిత్రస్మృతికి ఘన నివాళులు. అర్పించిన టిపిసిసి రాష్ట్ర నాయకులు. శ్రీ కొత్త కుర్మ శివకుమార్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు.మాజీ సర్పంచ్ కౌన్సిలర్ శ్రీమతి శ్రీ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ గారు.. ఈరోజు తమ నివాసంలో.వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.

## యూరియా కోసం ఎదురు చూపులు



ఏన్కూరు, నేటి శుభోదయం:: యూరియా కోసం రైతులు అవస్థలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. వ్యవసాయం చేయలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .డిమాండ్ తగ్గట్టుగా యూరియా అందకపోవడమే దీనికి ముఖ్యమైన కారణమని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఏన్కూరు సొసైటీ కార్యాలయంలో యూరియా లారీ వచ్చిందని తెలుసుకొని రైతులు ఒక్కసారిగా అక్కడికి చేరుకోవటంతో సొసైటీ సిబ్బంది యూరియా పంపిణీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు పాటిస్తూ పోలీసుల బందోబస్తు మధ్య యూరియా కట్టలు పంపిణీ చేశారు. ఇది ఇలా ఉండగా తిండి తిప్పలు లేకుండా రైతులు వేచి ఉన్న



యూరియా దొరకని పరిస్థితి ఏర్పడిందని, నాట్లు వేసి రోజులు గడుస్తున్న యూరియా చల్ల లేకపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాబోయే రోజుల్లో యూరియా దొరకకపోతే వ్యవసాయం చేయడమే కష్టంగా మారుతుందని రైతులంటున్నారు. ఏన్కూరు మండల కేంద్రంలో సొసైటీ కార్యాలయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ చేశారు.

## భూ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/సుల్తానాబాద్, సెప్టెంబర్-02 (నేటి శుభోదయ) : భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్ధం చేసి పెట్టుకొవాలని , ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ కింద భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ రకాల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని, అసైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ బషిరుద్దిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## తెలుగు ప్రజల గుండె చప్పుడు..అపర భగీరథుడు

## మహానేత డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి:కోరని దయానంద్



రాజేంద్రనగర్,సెప్టెంబర్02(నేటి శుభోదయ): తెలుగు ప్రజల గుండె చప్పుడు..అపర భగీరథుడు, మహానేత డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందని మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ తెలిపారు.బుధవారం రాజేంద్ర నగర్ సర్కిల్ బుద్వేల్ చౌరాస్తాలో వైఎస్సార్ 14వ వర్ధంతి వేడుకలు కార్యకర్తలతో కలసి నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్షేమానికి కొత్త భాష్యం చెబుతూ..అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ రామరాజ్యాన్ని తలపించింది ఆయన పాలన.ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేయడమే కాకుండా..ఇవ్వని హామీలను కూడా ప్రజలకు అందించిన గొప్ప నేత అన్నారు.తన పాలనా కాలంలో వ్యవసాయం, ఇరిగేషన్,ప్రజారోగ్యం,విద్యా రంగాలకు పెద్దపీట వేసి ప్రజల హృదయాల్లో చిరంజీవి అయ్యారని ఆయన తెలిపారు.వైఎస్సార్ మరణించి 16 ఏళ్లు కావొస్తున్నా..తెలుగు ప్రజల స్మృతిపథంలో మాత్రం ఇంకా నిలిచేవున్నారని కోరని దయానందుస్పాచించారు.అచ్చ తెలుగు పంచెకట్టు,చెరగని చిరునవ్వు,ప్రతి ఒక్కరిని పేరు పేరునా అంటూ పలకరించే ఆ పిలుపు ఇంకా ప్రతి ధ్వనిస్తూనే వుందన్నారు.

## వినాయక నవరాత్రు ఉత్సవాలలో విఘ్నేశ్వరుడికి

## ప్రత్యేక పూజ,అన్నదానంలో తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్,సెప్టెంబర్02(శుభోదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోనీ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి విలేజ్,ప్రగతి కాలనీ,బృందావన్ కాలనీ,హౌసింగ్ పలు ప్రాంతాల్లో వినాయక నవరాత్రు ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ,అన్నదానం కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విఙ్ణేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. అదే విధంగా నిమజ్జనానికి వినాయకులను తరలిస్తున్న మండప నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు, సూచనలను తెలియజేయడం జరిగింది.ప్రజలందరూ అధికారులను అన్ని విధాల సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను శాంతియుత వాతావరణంలో ఆనందంగా పండుగను జరుపుకోవాలని తెలిపారు.



## గిరిజన తెగల మధ్య వైరుధ్యం సృష్టిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

### కేంద్ర బిజెపి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి బెండలపాడు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం




వైరా, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు తదితరులు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి తెలంగాణ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, ఇది రాజ్యాంగ ఉల్లంఘన నని వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ (ఎఎఆర్ఎం) జాతీయ కమిటీ సభ్యులు భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మంగళవారం వైరాలో జరిగిన గిరిజన సంఘం జిల్లా సమావేశం సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెగల మధ్య వైరుధ్యంపై కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ పార్టీ, ప్రభుత్వాల వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతంలో ఆనాడు నిజాం సర్కార్ పాలనలో నలిగిపోయిన లంబాడీలు గిరిజన జాబితాలు చేర్చాలని 20 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆనాడు రాజ్యాంగబద్ధంగా 1976లో పార్లమెంట్ ఆమోదంతో రాష్ట్రపతి గెజిట్ తో గిరిజన తెగలో లంబాడీలు, బంజారాలు, సుగాలీలు గిరిజనులుగా గుర్తించారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా గుర్తించ బడ్డ లంబాడీలను కావాలని కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని శక్తులు తెగల మధ్య వైరుధ్యం సృష్టించి రాజకీయాల లబ్ధి పొందాలని, గత అనేక సంవత్సరాలు నుండి కుట్రలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని అధికార పార్టీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, ఇంకొందరు లంబాడీలను తొలగించాలని పిటిషన్ వేయటం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా వారు వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గిరిజన వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ఏజెన్సీ హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో అవకాశం కల్పిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు, గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకుండా నేడు ఇలాంటి ప్రయత్నాలు చేసి, తెగల మధ్య వైరుధ్యం కల్పించి కాలయాపన చేయాలని ఏమైనా కుట్ర చేస్తుందా అనే అనుమానం కలిగించే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు చంద్రుగొండ మండలం బెండలపాడులో జరిగే సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన తెగల వైరుధ్యంపై ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేయాలని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. గిరిజన తెగల ముందు ఉన్న కర్తవ్యం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, ఉన్న హక్కులను ఐక్యంగా కాపాడుకోవడం కోసం ముందుకు సాగాలని, గిరిజన తండాలు, గుడాలల్లో నిరుద్యోగ సమస్య, పోడు భూముల సమస్య, ఐటీడీఏ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గిరిజన సబ్ ప్లాన్ నిధులు సాధించడం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని తెగలు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాస్ నాయక్, తేజవత్ సీతారాములు నాయక్, తేజావత్ కృష్ణకాంత్, బానోత్ హరిచంద్, భూక్యా లాలు నాయక్, భూక్యా విజయ తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి మండలంలో కలెక్టర్ విస్తృత తనిఖీలు

నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పల్నాడు జిల్లా కారంపూడి: కారంపూడి మండలంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు విస్తృత నిఖీల్ నిర్వహించారు. ముందుగా మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో టీచర్ గా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఆరవ తరగతి



లోని విద్యార్థులను ఇంగ్లీష్, హిందీ చదివించగా, సరిగ్గా చదవకపోవడంతో ఉపాధ్యాయులను విద్యార్థిని, విద్యార్థులకు చదువు సక్రమంగా చెప్పాలన్నారు. పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అన్నం, కూరలు చాలకపోవడాన్ని గుర్తించారు. విద్యార్థులకు సరిపోయినంత భోజనాన్ని ఎందుకు పెట్టడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుని ప్రశ్నించారు. వంట సిబ్బందికి షోకస్ నోటీసులు పంపిస్తామన్నారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ, ఓపి విభాగము, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ తనిఖీ చేశారు. వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వైద్య సేవలు



అందించాలని కలెక్టర్ పి. అరుణ్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక నిధులు ఖర్చు చేస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. చేతిలో చిల్లి గవ్వ లేని పేదలు మాత్రమే ప్రభుత్వాసుపత్రికి వస్తుంటారని, వైద్యులు పేదల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మానవత్వంతో వారికి వైద్యం అందించాలన్నారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు ఆసుపత్రికి వస్తున్నారని వైద్య సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, సిబ్బంది పని చేస్తున్నారా, ప్రతి వార్డులో అన్ని రకాల పరికరాలు ఉన్నాయా లేదా వివరాలడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వైద్యులు, సిబ్బంది బాగా పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ వారికి తెలిపారు.

### ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

పట్టణంలోని ఎరువుల గూడెంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడ యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచాలన్నారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోడౌన్ కు తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎరువుల నిల్వలతో కూడిన వివరాలను



స్టాక్ బోర్డు పై పెట్టి తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎరువుల గూడెంలో, విక్రయ కేంద్రాలలో వీధిగా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డీలర్లు రైతులకు ఎమ్మార్పీకి మించి ఎరువులు అమ్మినా, యూరియాకు వేరే ఎరువులు లింకు చేసి అమ్మినా, కృత్రిమ కుర్తా సృష్టించాలని చూసిన లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు

మంథని, సెప్టెంబర్-02 (నేటి శుభోదయ): మాజీ ముఖ్యమంత్రి దివంగత వై.యస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు సూచన మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ లు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఆ మహానేతను కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. డాక్టర్ యాదుగురు సందింటి రాజశేఖర్ రెడ్డి ఉన్నత విద్యను అభ్యసించి ఐదు రూపాయలకే వైద్యాన్ని అందించి వారు ప్రజాసేవను ప్రారంభించడం జరిగింది అని వారు గుర్తు చేశారు.1983లో మొదటిసారిగా శాసనసభకు ఎన్నికై మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రదేష్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ప్రతిపక్ష నాయకునిగా పార్టీకి ప్రజలకు ఎన్నో సేవలు అందించడం జరిగింది. 2003లో పాదయాత్ర ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని తన పాదయాత్ర ద్వారా అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి వారు ఎంతో కృషి చేశారు అని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం రోజు మొదటి సంతకం రైతులకు ఉచిత కరెంటు ఫైల్ మీద సంతకం చేయడం జరిగింది అని అన్నారు. సంక్షేమం అభివృద్ధి అంటే రాజశేఖర్ రెడ్డి అనే విధంగా వారు రైతులకు రుణమాఫీ, జలయజ్ఞం



అనే పేరుతో ప్రాజెక్టులు రూపకల్పన చేసి సాగునీరు తాగునీరు అందించడం జరిగింది అన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా అనేక మందికి ఉచిత వైద్యాన్ని అందించడం జరిగింది అని అన్నారు. పేదింటి బిడ్డల ఉన్నత విద్య కోసం ఫీజు రియంబర్స్మెంట్, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి 108 సదుపాయం, మహిళలకు పావుల వడ్డీకి రుణాలు, అభయహస్తం పేరుతో వృద్ధులకు పింఛన్లు అనేక పరిశ్రమలు మరియు విశ్వవిద్యాలయాలు, ఐఐఐటి లు నెలకొల్పడం జరిగింది అని అన్నారు.వై.యస్. రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారంతోటి శ్రీధర్ బాబు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. మంథని ప్రాంతంలో అనేక విద్యాసంస్థలు గాని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం..... మహాదానం



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూరు మండల కేంద్రంలోని ఎస్బిఐ బజార్ కు చెందిన గణేష్ మండపం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు .అనంతరం మంగళవారం గణేష్ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏన్కూర్ ఎస్సై రఫీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరోపణలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ర్యాలీ

### మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 2: ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ మీద వ్యతిరేకంగా ర్యాలీ, కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్పై నిరాధార ఆరోపణలు చేస్తూ విచారణ పేరుతో సిబిఐ కి అప్పగించి కొత్త కుట్రలకు పాల్పడుతోందని నిరసనగా మంచిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా భయపడేది లేదు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మట్లేదు, ఆరు గారంటీల్లో అమలు చేసే దాంట్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అన్నారు,దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు,కాలేశ్వరం పేరుతో సిబిఐకి అప్పగించి మరొకసారి కాంగ్రెస్ పార్టీ వక్రబుద్ధి బయటపెట్టుకుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిబంటి నేతృత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో, ధర్నా చేసి, కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు.



## నూతన తాసిల్దార్ గా బాధ్యతలు: స్వీకరించిన తరుణ్ కుమార్



మాచర్ల ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ ( నేటి శుభోదయ): పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని దుర్గి మండల నూతన తహసిల్దారు గా తరుణ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీ భాగంగాప్రత్తిపాడు మండలం నుంచి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రెవిన్యూ సంబంధించిన సమస్యలను తన దృష్టి తీసుకురావాలని ఆయన ప్రజలను కోరారు . ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి

### వైయస్ విగ్రహానికి పూలమాలలో వేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి





నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పల్నాడు జిల్లా మాచర్ల : సందర్భంగా మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో ఉన్న దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించినపల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గ సతీమణి శ్రీమతి పిన్నెల్లి రమా ఈ కార్యక్రమానికి మాచర్ల 2 వార్డు నాయకులు అల్లి జీవన్ మరియు యాదవుల అంజి పాల్గొన్నారుఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిపించారు అలాగే నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.. ఈ కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది..



## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



పులిచెర్ల, సెప్టెంబర్ 2,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం గడ్డంవారిపల్లి, కావేటిగారిపల్లి చౌక దుకాణాల లో కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇనయతుల్లా,అరుణాచలం నాయుడు, చెంగ్రాయులు, మాభాక ప్రసాద్, వీఆర్వోలు విజయకుమార్, రెడ్డప్ప, వీఆర్ఏ అనిత కార్డుదారులు పాల్గొన్నారు.

## ప్రతి జీవిత దశలో పోషకాహారం అత్యవసరం



పులిచెర్ల, సెప్టెంబర్ 2,(నేటి శుభోదయ) : మనుషులు ఆరోగ్యంగా, శక్తిగా ఉండటానికి, సరిగా పనిచేయటానికి పోషకాలను ప్రతిరోజు తీసుకోవడమనేది జీవితంలోనే ప్రతి దశలోనూ అత్యంత కీలకమైనదని పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆరు నెలల లోపు శిశువులకు కేవలం తల్లిపాలు మాత్రమే సరిపోతాయని, ఆరు నెలల తర్వాత తల్లిపాలతోపాటు అనుబంధ ఆహారం మొదలుపెట్టాలని సూచించారు. రెండు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వయసు గల పిల్లల్లో పెరుగుదల అత్యంత వేగంగా ఉంటుందని వారికి ప్రోటీన్, క్యాల్షియం, ఐరన్ సమృద్ధిగా గల ఆహార పదార్థాలను అందజేయాలని, అలాగే జంక్ ఫుడ్ కు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. పెద్దలు ఆరోగ్యంగా ఉండడానికి మరియు మరియు వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కోవడానికి శక్తి కావాలని దానికి సరిపడ సమతులాహారం తీసుకోవాల్సిన అవసరముందన్నారు. వృద్ధులలో జీర్ణశక్తి మరియు ఎముకల సంద్రత తగ్గి ఉంటుందని కావున ఫైబర్, ప్రోటీన్ కల ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. గర్భవతులకు, బాలింతలకు రెట్టింపు ఆహారం ఇవ్వాలన్నారు. ఆహారాన్ని నమిలి మింగటం, రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీటిని తీసుకోవటం, కనీసం 30 నిమిషాల పాటు శారీరక శ్రమ చేయటం ఆరోగ్యమైన జీవనశైలిలో భాగమన్నారు. మాత శిశు సంరక్షణ కార్యక్రమ సేవలను సమీక్షించారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి చంద్రయ్య, పర్యవేక్షకులు ప్రమీల, పురుషోత్తం, సామాజిక ఆరోగ్య అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆషాలు పాల్గొన్నారు.

## భలవీర హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సివిల్ కోర్ట్ జడ్జ్ భవాని



మంథని, సెప్టెంబర్ -02 (నేటిశుభోదయ): మంథని మున్సిపల్ పరిధి బోయినిపేట 5 వ వార్డ్ లోని స్వయంబు గా వెలసిన పురాతన భల వీర హనుమాన్ దేవాలయం ను గణపతి నావరత్రి ఉత్సవాలా సందర్భంగా మంగళవారం సీనియర్ సివిల్ కోర్ట్ జెడ్జ్ భవాని హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర - శంకర్ మర్యాద పూర్వకంగా కలసి ఆమెను శాలువా తో ఘనంగా సత్కరించారు.

## 1లక్ష ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

### పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని రూరల్, సెప్టెంబర్ -02 ( నేటి శుభోదయ) : మంథని మండలం గద్దలపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి ఓదెమ్మ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి ఒక లక్ష ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. లక్ష ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాచర్ల జూనియర్ సివిల్ జడ్జ్

### స్వామివివేకానందచారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో



నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పల్నాడు జిల్లా మాచర్ల : పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మాచర్ల పట్టణంలో మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ లో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్యులు, పెద్దలు మాచర్ల జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ గారు హాజరై ముందుగా మెట్టు గోవింద రెడ్డి తో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి



అనంతరం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి గారు మాట్లాడుతూ స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లోని ప్రయాణికులకు మూడు పూటలా నిత్య అన్నదానం చేయడమే కాకుండా ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం చాలా హర్షనీయమని ఇలాంటి మంచి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు గోవిందరెడ్డి ని అభినందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మాచర్ల మరియు పరిసరాల గ్రామ ప్రజలకు స్వామి వివేకానంద స్ఫూర్తితో ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేయుట, ఎక్కడ సేవా అవసరము అక్కడ స్వామి వివేకానంద ట్రస్ట్ ఉండటం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు. మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరస్వామి మాట్లాడుతూ అన్నదానం చేయడం, అనాధ శవాలకు అంత్యక్రియలు చేయడ మే కాకుండా ప్రయాణికుల సౌకర్యార్థం ఉచిత మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయమని స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ గోవిందరెడ్డిని అడగగానే మంచి నీటి వసతికల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించినందుకు డిపో మేనేజర్ , సిఐ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. మానవుడు ఐ పుట్టినందుకు ఈ పేద ప్రజల కోసం ,సమాజం కోసం, దేశం కోసం చనిపోయే లోపు ఒక చిన్న మంచి పని చేసి చనిపోమన్నా వివేకానంద స్ఫూర్తితో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిఐ వై .యగ్రయ్య, రిటైర్డ్ హెచ్ఎం ముత్యాల పాపి రెడ్డి , అందుగుల చంద్రయ్య ,సంగీతం మాస్టర్ గారు షేక్



చిన్న లాలు సాహెబ్ ఈ హరిబాబు ,ఈ శ్రీనివాసరావు , రామాంజనేయులు సుబ్బారావు ,గుంటూరు ప్రభావతి , రుక్మిణి రాజేశ్వరి ,ఆర్టీసీ డ్రైవర్స్, కండక్టర్స్, స్టాఫ్ సిబ్బంది ,ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు..

## గోకవరం లో ఘనంగా వైయస్ వర్ధంతి



గోకవరం నేటి శుభోదయ: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని గోకవరంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని వైయస్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యంగా ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అనేకమంది పేదలకు ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేసి ప్రయాణాలను నిలబెట్టారని కొనియాడారు. అలాగే జల యజ్ఞం పథకం ద్వారా అనేక సాగునీటి ప్రాజెక్టులను తీసుకువచ్చి బీడువారిని భూములను సస్యశ్యామలం చేశారన్నారు. ఈ పథకం ద్వారా మెట్ట ప్రాంతమైన గోకవరం మండలంలో ముసిరిమిల్లి ప్రాజెక్టు ద్వారా వేలాది ఎకరాలు బీడు వారిన భూములు సాగులోకి వచ్చాయన్నారు. వైయస్ తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి తండ్రి పేరు నిలబెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు సుంకర వెంకటరమణ, అక్షింతల రాజా, బాడితపోయిన చిన్న, బిజ్జి రాజు, బొర్రా శేఖర్, షేక్ వల్లీ, బొడ్డపాటి వీర చంద్రం, ఇజ్జిన కిరణ్ కుమార్ అధిక సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు అన్ని దేవాలయాల్లో నిషేధం

### దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరస్వామి




దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-: బాల్య వివాహాలు నిర్వహించడంప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరాస్వామి పేర్కొన్నారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన కొరకై రూపొందించిన హెచ్చరిక బోర్డ్ ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను రూపుమాపడానికి ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ఎయిడ్ సంస్థను వారి కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. హెచ్చరిక బోర్డులను ఆలయాల వద్ద అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు రాతపూర్వక ఆదేశాలను జారీ చేశారు. ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని పురోహితులకు ఆలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు చట్టానికి విరుద్ధంగా ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహించిన యెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ లు చేపిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు బాల్ వివాహముక్తుభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే మన అందరి లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, కే శ్రీనివాస్ మరియు సహాయ కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భౌతికంగా లేకపోయినా!...

### బడుగు బలహీనవర్గాలకు అద్భుతమైన సేవలు అందించారు!...

### మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు!...



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 2(నేటి శుభోదయ ప్రతినిధి) : భౌతికంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి,మన మధ్య లేకపోయినా బడుగు బలహీనవర్గాలకు ఆయన చేసిన సేవలు అభినందనీయమని పార్టీమండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, చెప్పారు. మంగళవారం ఆయన వర్ధంతి పురస్కరించుకొని వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రేఖపల్లిగ్రామంలో ఘనంగా దివంగతనేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, వర్ధంతికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి సత్తిబాబు, మాట్లాడుతూ దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి గారు భౌతికంగామన మధ్య లేకపోయినా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ! గుర్తు చేసుకుంటూ! ఈయొక్క వర్ధంతి కార్యక్రమం,ఒకపండగలాచేసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని చాలామంది ముఖ్యమంత్రులు పరిపాలించారని రాజశేఖర్ రెడ్డికి ప్రజల్లో ఉన్న గుర్తింపు ప్రజాదరణ, ఏనాయకుడికి లేదని, ఆయన చెప్పారు. అనునిత్యం పేద, బడుగుబలహీన, వర్గాల అభ్యున్నతకై పాటు పడ్డారని ఆయన అకాలమరణం బాధాకరమని ఆయన ఆశయ సాధనకై పెట్టిన పార్టీ వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీని రాజశేఖర్ రెడ్డి, ఆశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనను సాగించారని,గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మళ్లీ వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మండలంలో ప్రతికార్యకర్తకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కమిటీ అండగా ఉంటుందని వారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు పోడియం గోపాల్ రావు, జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ,వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, ఈ ఐటి వింగ్ డివిజన్ అధ్యక్షులు ముత్యాల గౌతమ్ ప్రభాకర్, కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు చిన్న మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు,రేఖపల్లి ఎం.పి.టి.సి, సభ్యులు బంధం విజయలక్ష్మి, వడ్డెగూడెం సర్పంచ్ సోడి నరసమ్మ,కా పారపు ఉమామహేశ్వరరావు,రాజుపేట ఉపసర్పంచ్ ముంజపు రాము, మండల కమిటీ సభ్యులు వడ్డాణపు రాజారావు, పీసా కమిటీ అధ్యక్షులు మండల కమిటీ నాయకులు కోటం జయరాజు, మండల కమిటీ సభ్యులు మోడెం నరేష్ ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, మాచర్ల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



పులిచెర్ల, సెప్టెంబర్ 2,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం కల్లూరులో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పుట్టిన కారణజన్ముడు వైయస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు నాదముని రెడ్డి,ఎంపీటీసీ రెడ్డి బాబుల,నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, దాము హేమసుందర్ రెడ్డి, ఎన్ ఎస్ రెడ్డి ప్రకాష్, గోవిందరెడ్డి,ఎస్ వి రమణ, శివ, దామోదర్ రెడ్డి.., నిరంజన్ రెడ్డి,నాగరాజ ప్రసాద్, కోదండ, నాగిరెడ్డి, పి ఎల్ ఆర్ సైదు తదితరులు పాల్గొన్నారు

## ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు సందర్భంగా!...

### కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు!...

### జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!...



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 2(నేటి శుభోదయ ప్రతినిధి): యుగానికి ఒక్కడే పట్టువదలని విక్రమార్కుడు,జనంకోసం,పేదవాడి కోసం,జనంలోంచి వచ్చినపార్టీ జనసేన పార్టీని ఆయనే రాష్ట్ర జనసేనపార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ని,మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పుట్టినరోజు వేడుకలు వరరామచంద్రాపురంలో పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,చరిత్ర రాయడానికి కొందరు పుడతారు. చరిత్ర సృష్టించడానికి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,పుట్టారని ఆయన చెప్పారు. 10 సంత్సరాలుగా ఎన్నో వడిదుడుకులు ఎన్నోఅవమానాలు ఎదుర్కొని. నేడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,ఎదిగారని ఆయన సంతోషం వ్యక్తంచేశారు. అతి సామాన్య ప్రజలను రాజకీయాల్లోకి తీసుకుని వచ్చిన గొప్ప నాయకులు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అని ఆయన చెప్పారు. నిజాయితీకి చిరునామా రాజకీయ తుపాన్,పట్టు వదలని విక్రమార్కుడుని ఆయన వివరించారు. దేశంగర్వించ దగ్గ నాయకులు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అని ఆయన అన్నారు. రేఖపల్లి కోట మైసమ్మ ఆలయంలో: ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పుట్టినరోజు సందర్భంగా కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శుభాకాంక్షలు తెలిపారు. జై జనసేన జై జై జనసేన జై పవన్ కళ్యాణ్,జై జై పవన్ కళ్యాణ్,అంటూ అభిమానులు నినాదాలు చేశారు. ప్రభుత్వం వైద్యశాలలో:పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్డు,పంచి పెట్టారు. జీడుగుప్ప పంచాయతీలో:జీడిగుప్ప పంచాయతీలో బారీ జన సందోహం మధ్య పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నలుదిక్కులా పిక్కటిల్లేలా జై పవన్ కళ్యాణ్,జై జై జనసేన,అంటూ నినాదాలతో హెూరెత్తించారు, ఈసందర్భంగా, జనసేన పార్టీ వీరమహిళ , బాగుల ప్రమీల రాణి, నాయకులు కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,నమ్మిన సిద్ధాంతం కోసం ఎవరైతే పని చేస్తారో వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, అది ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, సిద్దాతమని, వారన్నారు. అందరం కలసి పని చేద్దాం జనసేన పార్టీని బలోపేతం చేద్దామని వారు స్పష్టంచేశారు. మొలకపల్లి గ్రామంలో: మొలకపల్లి గ్రామంలోని పాఠశాలలో స్కూల్ పిల్లలకు పెన్నులు, పెన్సిల్స్,నోట్ పుస్తకాలు, ఉప ముఖ్యమంత్రి కొణిదలపవన్కళ్యాణ్, పుట్టినరోజుసందర్భంగా,విద్యార్థినీ విద్యార్థులకు, పంపిణీ చేశారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో వీర మహిళ కార్యదర్శి బాగుల ప్రమీల రాణి, కార్యదర్శి బాగుల అంజన్ రావు,పవన్, తదితరులు పాల్గొన్నారు.







# రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: సోమవారం ఒక్కరోజే 9000 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా చేశామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రానున్న మరో 5000 మెట్రిక్ టన్నుల ను కూడా రైతులకు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటుంది అని తెలిపారు. మరో వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు తెలిపారు. 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి రైతుల ఇబ్బందులను తొలగిస్తుంది అని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుంది అని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేస్తామని చెప్పారు. ఇటీవల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం అంచనా వేస్తున్నారు అని తెలిపారు. రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం చేస్తామని చెప్పారు. 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదిక వస్తోంది అని తెలిపారు.

## కంటి వైద్య శిబిరన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-: దమ్మపేట మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరన్ని ఏర్పాటు చేసారు ఈ వైద్య శిబిరన్ని అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మెచ్చ నాగేశ్వరావు పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమా మహేశ్వరావు, దారా యుగంధర్,రాసురి వేణుగోపాల్ లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# భగవద్గీత శ్లోకాలలో పోటీలలో రెజోనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల ప్రతిభ




ఖమ్మం, నేటి శుభోదయ :::స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజోనెన్స్ స్కూల్ విద్యార్థులు ఇస్కాన్ వారు రాధాష్టమి సందర్భంగా నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కైవసం చేసుకొని ఆధ్యాత్మిక సత్తా చాటారు. పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు, కృష్ణవేణి లు శ్లోకాల కంఠస్థ పోటీలలో అనేక పాఠశాలలు పాల్గొన్నప్పటికి ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు. ఒ.ఆర్యన్ షణ్ముఖ్ 7వ తరగతి, ఎన్. శ్రావణ్ జయంత్ 6వ తరగతి ప్రథమ బహుమతి సాధించగా, జి.సాత్విక్ 6వ తరగతి ద్వితీయ బహుమతి వి. వెంకట బద్రి నారాయణ 5వ తరగతి తృతీయ బహుమతి సాధించారని తెలియజేసారు. తమ పాఠశాలలో ఆట పాటలతో, ఆధ్యాత్మికతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను రూపొందిస్తూ అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్ మరియు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ జన్మదిన వేడుకలు....

### తంటికొండ వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు..

### గోకవరంలో మహా అన్నదానం, భారీ బైక్ ర్యాలీ...



గోకవరం నేటి శుభోదయ..: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు గోకవరం మండలంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ముందుగా తుమ్మలపల్లి రమేష్ కి ఇష్టదైవమైన తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జనసైనికులతో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోకవరం గ్రామంలో ఏర్పాటుచేసిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని, జనసేన జెండా ఆవిష్కరించారు. అనంతరం భారీ కేక్ కటింగ్ చేసి, పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మహా అన్నదానం నిర్వహించారు.అనంతరం తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప



ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మరియు దేశ రాజకీయాలను శాసించే విధంగా అత్యున్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోకవరం మండల జనసైనికులు,మెగా అభిమానులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## రైతు కుటుంబం నుండి ఉపాధ్యాయురాలిగా

# ఎంపికైన గుండిబిల్లి రాణి...



గోకవరంనేటిశుభోదయ..:గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన వ్యవసాయం చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే రైతు గుండిబిల్లి సూరిబాబు కుమార్తె గుండి బిల్లి రాణి తాజాగా జరిగిన డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఎంపికయింది. ఒకపక్క పెళ్లి చేసుకుని గృహిణి గా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే ఉపాధ్యాయురాలు, కావాలనేటటువంటి దృఢ సంకల్పంతో అహర్నిశలు పుస్తకాలను ఔ పాసన పట్టి నిరంతరము కష్టపడి చదివి ఉపాధ్యాయురాలు కావాలనే తన కలను నెరవేర్చుకుంది. కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే పోటీ పరీక్షల్లో టీచర్ పోస్టు సాధించడం చాలా గొప్ప విషయమని పలువురు విద్యావంతులు, తిరుమలాయ పాలెం గ్రామ ప్రజలు రాణిని అభినందించారు...

# శ్రీ చైతన్య లో ఎక్స్‌ప్లోరింగ్ ది లాజిక్ పై రెండు రోజుల వర్క్ షాప్




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కలశాల లో రెండు రోజుల ఎక్స్‌ప్లోరింగ్ ది లాజిక్ అనే అంశంపై విద్యార్థులకు రెండు రోజుల వర్క్ షాప్ ను నిర్వహించారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ "విద్యారంగంలో సమూలమైన మార్పులు వస్తున్నాయి అని, విద్యార్థులను ప్రపంచతో పోటీ పడే విధంగా వారిని తయారు చేయడం, మార్పులకి అనుగుణంగా టెక్నికల్ విద్య తోపాటు పరిశ్రమలకు కావలసిన స్కిల్స్ నేర్పించడం కోసం ఇలాంటి వర్క్ షాపులు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అన్ని రంగాలలో విస్తృతంగా ఉపయోగపడుతోంది.పరిశ్రమలు, ఆరోగ్య రంగం, విద్య, వ్యవసాయం, రవాణా మొదలైన ప్రతీ విభాగంలో ఏఐ అనేది విప్లవాత్మక మార్పులు తెస్తోంది. విద్యార్థులు ఈ సాంకేతికతపై అవగాహన పెంచుకోవడం, అవసరమైన



నైపుణ్యాలు ఇలాంటి వర్క్ షాప్ ల ద్వారా విద్యార్థులు ఏఐ ప్రాజెక్టులు, పరిశోధనలు ఇంటర్న్‌షిప్లలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ ఎక్స్పర్ట్ భాను ప్రకాష్ మాట్లాడుతూ భవిష్యత్తులో కృత్రిమ మేధా లేని రంగాన్ని ఊహించలేమని, విద్య, వైద్యం, ఆర్థికం వినోదం, వంటి రంగాల్లో కృత్రిమ మేధ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి విద్య మాట్లాడుతూ ప్రస్తుతం పరిశోధన రంగంలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి ఇది నూతన దారులు చూపుతోంది. వైద్య, విద్య, ఇంజనీరింగ్, వ్యవసాయం వంటి అనేక రంగాలలో ఏఐ ఆధారిత పరిశోధన విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది అని భవిష్యత్తు తరాలకు కొత్త అవకాశాలు సృష్టించేది పరిశోధనలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్‌నే అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లో విద్యార్థులు ప్రోగ్రామింగ్ రాయడం కోసం ఉపయోగపడే ప్రోలాగ్ మరియు లిస్సు అనే టూల్స్ ఉపయోగిస్తారని ఉపయోగిస్తారు అని, విద్యార్థులు ఈ టూల్స్ పట్టు సాధించడం కోసం రెండు రోజుల వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. మేనేజర్ శ్రీకాంత్ ప్రోలాగ్, లిస్సు అనే టూల్స్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్ మాట్లాడుతూ ప్రకృతి మరియు పర్యావరణ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ని ఎలా ఉపయోగిస్తారో తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రణతి, శ్రీ కుమార్ పాల్గొన్నారు.

# తక్షణమే స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి

### ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్




వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వైరా మండల కేంద్రంలోని బోడెపూడి భవనం వద్దనుండి రింగ్ రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించి మానవహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ విద్యార్థి మహా ప్రదర్శన మా స్కాలర్ షిప్స్ మాకు ఇవ్వాలి, స్కాలర్ షిప్స్ బిక్ష కాదు మా హక్కు అంటూ నినాదించారు. ఈసందర్భంగా జరిగిన మహా ర్యాలీ మానవహారం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 లో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నాటి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ప్రభుత్వమేసామాజికంగా,ఆర్థికంగా వెనుక బడిన వర్గాల విద్యార్థులకు డిగ్రీ మరియు ప్రొఫెషనల్ కోర్సులు, యూనివర్సిటీ విద్య చదువుతున్న విద్యార్యులకు ఈ ఫీజును చెల్లిస్తుంది. తెలంగాణ రాష్ట్రంగా విభజన చెందినాతర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మార్చాలని చూసింది. విద్యార్థుల ఉద్యమించటంతో వెనక్కు తీసుకుంది. 2014 నుండి 2018 వరకు ఫీజులు చెల్లించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2019- 20 విద్యాసంవత్సరం కొంత బకాయిలను ఉంచింది. అప్పటి నుండి రాష్ట్రంలో 2024 వరకు సుమారు 5358 కోట్ల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు ఇతర స్కీం లకు వాడుకుంది. విద్యార్థులకు ఒక్క పైసా చెల్లించకుండా వారి చదువుల నుండి మధ్యలోనే డ్రాప్ అయ్యే చర్యలకు పూనుకుంది. బిఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలు ఇవ్వలేదని, ఈ పథకాన్ని తీసుకుని వచ్చింది మా కాంగ్రెస్ అని మేం అధికారంలోకి వస్తే ఫీజురీయింబర్స్ మెంట్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, మరింత అభివృద్ధి చేసి అందరికి బకాయిలు లేకుండా ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టో లో హామీని ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఫీజుల బకాయిలు చెల్లించలేదు. పైగా ఆర్థిక పరిస్థితి బాగా లేదని బుకాయిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ పథకానికి సవరణలు చేసి ముందు విద్యార్థుల డబ్బులు పెట్టి చదువుకోవాలని తర్వాత మేము ఫీజు రీయింబర్స్ చేస్తామని వాదిస్తోంది. ఈ పథకం కింద రాష్ట్రంలో 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ డబ్ల్యు ఎస్ విద్యార్థులు చదువుతున్నారు. వారికి గత ప్రభుత్వాల బకాయి, కాంగ్రెస్ ఇవ్వాల్సిన నిధులు కలిపి 8,158 కోట్లు నిధులు ఇవ్వాలి. ప్రైవేట్ కళాశాలలు, విద్యాసంస్థలు విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం ఇవ్వడం లేదని పేరుతో విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు నిర్వహిస్తామని చెప్పి యూనివర్సిటీలో పరీక్షలు బంద్ చేసి మరీ నిరసనలు చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లు మూత పడ్డాయి. ఉస్మానియా, కాకతీయ లాంటి రాష్ట్ర యూనివర్సిటీలు, చివరకు సెంట్రల్ యూనివర్సిటీలో చదివే విద్యార్థులు కూడా తమ చదువులను మధ్యలో డ్రాప్ చేస్తున్నారు. ముందు విద్యార్థులు కట్టాలని తర్వాత విద్యార్థి అకౌంట్ లో నిధులు వేస్తామని పేరుతో నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం తప్పుకుంటుంది. విద్యార్థులు తమ ఫీజులు విడుదల చేయాలని నిరసనలు చేస్తున్నారు. రోడ్ల పైకి వస్తున్నారు. హక్కులు అడుగుతున్న విద్యార్థుల పై పోలీసులు అరెస్టు చేసి కేసులు పెడుతున్నారు. వేలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చి తమ ఫీజులను ఇవ్వాలనీ పోరాడుతున్నారు. అయినా ప్రభుత్వం విద్యార్థులుగోడును వినడంలేదు. ప్రత్యర్థులను సన్యాసులు, దద్దమ్మలు అని. తిట్టె రేవంత్ రెడ్డి ఫీజులు ఇవ్వకుండా దద్దమ్మ అయ్యారని ఫీజులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు బకాయిలు ఇవ్వమంటే ఆర్థిక పరిస్థితులు బాగాలేదని. చెప్పిన ముఖ్యమంత్రి మరి ఎమ్మెల్యేలు, మంత్రులకు జీతాలకు డబ్బులు ఏలా వస్తున్నాయని ఆరోపించారు. తక్షణమే ఫీజులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఈ జిల్లాకు చేసిందేమి లేదని విద్యార్థులు ఫీజులు ఇవ్వాల్సిన భాధ్యత తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ అన్నారు. ఫీజులు విడుదల చేయకుండా వ్యవరిస్తే జిల్లాలో మంత్రులను ఏక్కడకక్కడ అడ్డుకుంటామని తెలిపారు.విద్యార్థులు అంతకు ముందు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మౌనిక, శ్రావణి, కళ్యాణి,తులసి,విక్రమ్,త్రినాధ్,రవితేజ,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### 150 మంది వృద్ధులకు అరటి పండ్లు అందజేత



వైరా, నేటి శుభోదయం ::: వైరా పట్టణ పరిధిలో స్థానిక బస్టాండ్ సెంటర్లో అభిమానులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేడుకలు



ఘనంగా నిర్వహించారు.తెలుగు ప్రజల అభిమాన నటుడు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇవాళ తన 54వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు.వైరా పట్టణ పరిధిలో స్థానిక బస్టాండ్ లో అభిమానులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి బస్టాండ్ లో ఉన్న 150 మంది వృద్ధులకు అరటి పండ్లను అందించారు. పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం ప్రతి సంవత్సరం ఇలాగే జరుపుకొని అభిమానులు వృద్ధాశ్రయాల్లో అన్నదానం మరియు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ముందుకు వెళుతూ సేవా కార్యక్రమంలో ముందు ఉంటామని అభిమానులు తెలియజేశారు.

## పేదల గుండె చప్పుడు : వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: దేశంలోని అనేక రా ష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని అన్నారు. వైఎస్సార్ 13వ వర్ధంతిని సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మూటాపురం, కొరట్లగూడెం గ్రామాల్లో అంజని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్సార్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చే శాడని అన్నారు. ఆరోగ్యశ్రీ, 108, ఫీజురీయింబర్స్‌మెం ట్, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, ఉచిత కరెంట్, ఒక్క రూపాయికే కిలో బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు భూ పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డిలే ని రుణాలు, సాగునీటి ప్రాజెక్టులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో పాటు ఐటీ రంగాన్ని తీసుకొచ్చి నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడని, ఇలా అనేక సంక్షేమ పథకాలకు ప్రాణం పోసిన మహనీ యుడు దివంగత వైఎస్సార్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మార్తి కోటి, నాయకులు శంభయ్య, భూచక్రవర్తి, రియాజ్, వంశీ, కణతాల లీలావతి, నాగుల్మీరా లాల్ పాషా, నజీర్, బెల్లం శ్రీనివాసరావు,లక్ష్మణ్, చావా కృష్ణమూర్తి, ప్రభాకర్,హనుమంతరావు,నెహ్రూ, మంగత పాల్గొన్నారు.

## ప్రజారోగ్యం గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### పల్లెల్లో వైద్య శిభిరాలు నిర్వహించాలి

### బీజేపీ ఆధ్వర్యంలో హాస్పిటల్ వద్ద ధర్నా

### బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిందని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆరోపించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మంగళవారం ధర్నా నిర్వహించారు. రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం ను వైద్యాధికారి కి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...వైద్యం పట్ల ప్రభుత్వం దారుణం గా వ్యవహరిస్తుందని అన్నారు. రోగులకు కనీస సౌకర్యాలు అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవటం లో విఫలమయ్యారన్నారు. ప్రతీ రోజు 300 నుంచి 350 వరకు హాస్పిటల్ కు రోగులు



వస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా అర్థం చేసుకోవచ్చునని అన్నారు. ఇప్పటికైనా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి ప్రతీ గ్రామంలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, బాజా రామకృష్ణ, గెల్లా సాయి, కొండా హర్ష, కె.వెంకటరమణ, సూరిబాబు, కె.గోపి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని వివిధ గ్రామాలలో వినాయక చవిత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు కేంద్రాల వద్ద మహిళలు భక్తులు కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. మరి కొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రతీ రోజు మండపాల వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు. కోనాయిగూడెం గ్రామంలో మండపం వద్ద రాచమళ్ల మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం పూజలు నిర్వహించారు.

# స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలి

## సిపిఐ(ఎం) డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక పంచాయతీ కార్యదర్శికి పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గ్రామాల్లో పారిశుధ్య లోపంతో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలకు రోడ్ల వెంట నీళ్లు నిలిచిపోయి, సైడ్ డ్రైన్లలో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు ఈగలకు ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. తద్వారా ప్రజలు వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారినపడి అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్ల వెంట శానిటేషన్ పనులు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, వర్షపు నీరు, మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. గత అనేక నెలలుగా ఉపాధి హామీ కూలీలకు బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను చెల్లించాలని, యుద్ధ ప్రాతిపదికన సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజా ప్రతినిధులు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. గ్రామపంచాయతీలలో నిధులు లేకపోవడంతో స్థానిక సమస్యలను పరిష్కరించలేక అధికారులు సైతం ప్రజల నుండి విమర్శలు, ఒత్తిడిలు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామాలలో సైడ్ డ్రైన్లలో పేరుకుపోయిన చెత్తాచెదారన్ని తొలగించేందుకు అవసరమైన కూలీలను ఏర్పాటు చేసుకోలేకపోతున్నట్లు అధికారులు చెబుతున్నారన్నారు. తమ సొంత ఖర్చులతో కొన్ని సమస్యలను పరిష్కరిస్తున్న సకాలంలో బిల్లులు రావడంలేదని అధికారులు వాపోతున్నారన్నారు. ఫలితంగా గ్రామపంచాయతీలలో సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. గ్రామపంచాయతీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి కుంటుబడడంతోపాటు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని లేని ఎడల ప్రజలను సమీకరించి ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు దేగల వెంకటేశ్వరరావు, గురజాల వెంకటేశ్వర్లు, గాదె వెంకటేశ్వర్లు, గురజాల ఉపేందర్ రావు, దేగల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేనాని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



యాడికి సెప్టెంబర్ 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) : జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పూజ మరియు సేవ కార్యక్రమాలతో మండల కన్వీనర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు మొదట శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరు పైన అర్చన చేయించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తాడిపత్రి ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని యాడికి జనసేన నాయకులు జనసైనికులు రక్తదానం చేశారు ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రతి ఒక్కరూ మెచ్చిన నాయకుడని దేశప్రజల క్షేమమే ఆయన అభిమతమని అన్నారు ప్రగతి పారదర్శకత జవాబుదారీతనంతో నిర్వహిస్తున్న అన్ని మంత్రిత్వ శాఖల్లో మార్పులను తీసుకొస్తూ అభివృద్ధి పథంలో నడుపుతుండటం చాలా సంతోషమన్నారు ముమ్మందు ఆయన ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశించారు. ఆయన వెంటే మా ప్రయాణమని ఆయన సిద్ధాంతాలను పాటిస్తూ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల కోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దస్తగిరి, మధు ఆచారి, వెంకటేష్, నాగభూషణం, జాకీర్, సోమరాజేష్, గుండ్లశివ, నరేష్ బాబు, ఓబయ్య, సాయి, రాజేష్ ఇతర జనసైనికులు పాల్గొన్నారు..



# తెలంగాణ కొత్త పోలీస్ బాస్ ఎవరు?

# రేసులో ముందున్న శివధర్‌రెడ్డి

## ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనున్న డీజీపీ జితేందర్

## కొత్త డీజీపీగా ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి పేరు దాదాపు ఖరారు

## హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్ పేరు పరిశీలన

## ఏసీబీ డీజీగా సీవీ ఆనంద్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా సజ్జనార్‌కు అవకాశం

## పలువురు కమిషనర్లు, ఎస్పీలు, డీసీపీల బదిలీలు తప్పవన్న ప్రచారం




హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: డీజీపీకి కూడా పొడిగింపు లభిస్తుందనే ఊహాగానాలు తెలంగాణ డీజీపీ జితేందర్ ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనుండటంతో రాష్ట్ర పోలీసు శాఖలో భారీ ప్రక్షాళనకు రంగం సిద్ధమైంది. కొత్త పోలీస్ బాస్ నియామకంతో పాటు పలు కీలక విభాగాల్లో ఉన్నతాధికారుల బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో పోలీసు శాఖలో ఎవరు ఏ స్థానంలోకి వెళ్తారనే దానిపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం రాష్ట్ర నూతన డీజీపీగా ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శివధర్ రెడ్డి నియామకం దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఆయనకు డీజీపీగా పదోన్నతి లభిస్తే ఖాళీ అయ్యే ఇంటెలిజెన్స్ చీఫ్ పదవిలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను నియమించే అవకాశాలున్నాయని సమాచారం. ఈ మార్పులు కేవలం డీజీపీ స్థాయికే పరిమితం కాకుండా ఇతర కీలక పోస్టులపైనా ప్రభావం చూపనున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న సీవీ ఆనంద్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీగా బదిలీ చేసి, ఆయన స్థానంలో అదనపు డీజీపీ (శాంతిభద్రతలు) మహేశ్ భగవత్ పేరును ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అలాగే, హోం శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రవిగుప్తాను విజిలెన్స్ విభాగానికి, జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రాను హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఉన్నత స్థాయి మార్పులతో పాటు సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి, మరికొందరు ముఖ్య అధికారులు, మూడు కమిషనరేట్ల పరిధిలోని డీసీపీలు, పలు జిల్లాల ఎస్పీలు కూడా బదిలీ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోవైపు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవీ కాలాన్ని పొడిగించినట్లే, డీజీపీ జితేందర్‌కు కూడా కేంద్రం అనుమతితో పొడిగింపు లభించవచ్చనే ఊహాగానాలు కూడా పోలీసు వర్గాల్లో వినిపిస్తున్నాయి.



# మండల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన జె.సి. అస్మిత్ రెడ్డి



యాడికి సెప్టెంబర్ 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రమైన యాడికిలో మంగళవారం ఎంపీడీవో మీటింగ్ హాల్ నందు తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి అన్ని శాఖల మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినారు. శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన ఆదాయం గురించి పంచాయతీ ఇన్చార్జ్ ఈ.వో. శశికళలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నేను యాడికి గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే నా మొదటి లక్ష్యం అని ఆయన తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు. డ్రైనేజీ సమస్యపై ప్రజలు నాకు వ్యక్తిగతంగా కలిసి చెత్తను తీసుకుపోయే రిక్షాలు వీధులలో వారాలు, వారాలు గడిచిన చెత్తను తీసుకువెళ్లే రిక్షాలు రావడంలేదని కొంతమంది ప్రజలు నాకు వ్యక్తిగతంగా చెప్పారు. అని ఆయన తెలిపారు. చాలా వీధులలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని త్వరలోనే సొంత నిధులతో వీధులలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. కోన రోడ్డులో చౌడేశ్వరి దేవాలయం ఎదురుగా డ్రైనేజీ సమస్య చాలా విపరీతంగా ఉందని దానిని అధికారులు ఒక ప్రణాళిక వేసి విధివిధానాలు రూపొందించాలని ఆయన అధికారులకు కోరారు. తాడిపత్రి పట్టణాన్ని ఎలాగైతే అభివృద్ధి చేశామో యాడికి ని అలా చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని కోరారు. ప్రతి ఒక శాఖకు సంబంధించిన అధికారులను మీకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి తక్షణమే పరిష్కరిస్తానని శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...



# వ్యవసాయ కిసాన్ డ్రోనును ప్రారంభించిన జె.సి.అస్మిత్ రెడ్డి



యాడికి సెప్టెంబర్ 02 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రమైన యాడికి నందు తహసీల్దార్ కార్యాలయం ఆవరణం నందు తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత రెడ్డి చేతుల మీద కిసాన్ డ్రోను యంత్రాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం డ్రోను పనితీరు, ఎన్ని గంటలకు ఎన్ని ఎకరాలకు మందు కొట్టవచ్చుని, డ్రోను ఆపరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. దానికి ఏమైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే ఎవరిని సంప్రదించాలి, డ్రోన్ యొక్క బ్యాటరీ పనితీరును, బ్యాటరీ ఎన్ని గంటలు చార్జ్ చేయాలని ఆపరేటర్ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్రోన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు, మండల అధికారులు, పోలీసు సిబ్బంది, సచివాలయ సిబ్బంది,మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....



# మహనీయుడు వై ఎస్

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

## నివాళులర్పించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 2(నేటి శుభోదయ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఆ మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు,కుల మతాలకు అతీతంగా జనహృదయాలలో నిలిచిపోయిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి ముఖ్యమంత్రి పేరు తెచ్చుకున్నాడని,ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు,ఇందిరమ్మ ఇండ్లు,రుణమాఫీ వంటి పథకాలను ఆయన ప్రవేశపెట్టారని అన్నారు.ఆయన2004 నుండి 2009 వరకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు,ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు.అలాగే స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజ్,తెలంగాణ యూనివర్సిటీ,బాసర వద్ద ఐఐఐటి,విద్య,ఇరిగేషన్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు వచ్చాయని అన్నారు.అట్లాగే నిజామాబాద్ జిల్లాకు నిజాం సాగర్ నుండి గుత్ప,అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు వచ్చాయని గుర్తు చేశారు.90 వేల ఎకరాల పంట భూములకు నీరును తీసుకొచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిది అని అన్నారు.మన నిజామాబాద్ జిల్లాకు ఎంతో కృషి చేశారని అన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలేదని అన్నారు,మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసినది అన్నారు.రైతుల ప్రభుత్వం రైతులను రాజులు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని,పంట రుణమాఫీ,రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డిలికెట్ శేఖర్ గౌడ్,ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,డీసీసీ డెలికెట్ ధర్మగౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,ఏఎంసీ డైరెక్టర్లు నరేందర్,రాజలింగం,గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రన్న,వాసు బాబు,రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ కుట్ర

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య



నేలకొండపల్లి, నేటి శుభోదయ :::కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళవారం నేలకొండపల్లి లోని పొట్టి శ్రీరాములు సెంటర్లో ధర్నా నిర్వహించారు. రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడారు. కాళేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకి తీసుకేళ్లే కుట్ర చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకీ అప్పగించడం వెనుక పెద్దకుట్ర నడుస్తుందన్నారు. రైతులకు యూరియా అందిచలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేళ్లు నేనే ముఖ్యమంత్రిని అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి కి తన తన ముఖ్యమంత్రి సీటు కాపాడుకోవడానికి సమయం సరిపోతుందని ఎద్దేవ చేశారు. ఈ ధర్నాలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, నాయకులు ఖమ్మం కాంతారావు, మాదాసు ఆదాం, ఎస్కే హుస్సేన్, వాజీద్, గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏడో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్ర మహోత్సవాలు

## నాట్య గణపతిగా దర్శనమిచ్చిన స్వామివారు



గుడివాడ, సెప్టెంబర్ 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గుడివాడ పట్టణంలో ప్రాముఖ్యత కలిగిన మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు ఏడో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం శ్రీ నాట్య గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల ఎనిమిదవ రోజు బుధవారం శ్రీ లక్ష్మీ గణపతి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు తెలియజేశారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

# జగన్‌కి ఏమాత్రం ధైర్యం, కనీసబాధ్యత ఉన్నా అసెంబ్లీకి రావాలి: జీవీ

## ముఖ్యమంత్రి చంద్రబాబు సవాల్‌కు సమాధానం చెప్పాలి: చీఫ్ విప్ జీవీ



నేటి శుభోదయ 2 సెప్టెంబర్ పల్నాడు జిల్లా వినుకొండ :వైకాపా అధ్యక్షుడు జగన్‌కు ఏమాత్రం ధైర్యం, కనీస బాధ్యత ఉన్నా త్వరలో జరిగే శాసనసభ సమావేశాలకు రావాలని, సీఎం చంద్రబాబు సవాల్‌కు సమాధానాలు చెప్పాలన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రజాస్వామ్యంలో ఎంతో నమ్మకంతో ప్రజలు ఓటుతో ఎన్నుకున్న ప్రతినిధులు అసెంబ్లీకి రావడం ప్రాథమిక విధి అని.. కానీ విపక్షనేత జగన్ మోహన్ రెడ్డి సహా వైకాపాకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీని పూర్తిగా దూరంగా ఉంచటం దురదృష్టకరమన్నారు. జగన్‌కు ముఖ్యమంత్రి సవాల్ నేపథ్యంలో మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. ప్రజల తరపున మాట్లాడటం, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి, సంక్షేమంపై చర్చించేందుకు అసెంబ్లీనే సరైన వేదిక అని. అలాంటి వేదికను వీరు గౌరవించకపోవడం వారిలో ప్రజాప్రతినిధిగా ఉండే కనీస నైతికత లేదని స్పష్టంగా చూపిస్తోందన్నారు. హామీల అమలు సహా ఏ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సోషల్ మీడియాలో, సొంత పత్రికల్లో తప్పుడు ప్రచారాలు మాని వాటిపై మాట్లాడే ధైర్యం, వి?ష యం ఉంటే అసెంబ్లీ వేదికను ఉపయోగించుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలు, బాబాయ్ వివేకా హత్య కేసు ఏ అంశంపై అయినా సభలో చర్చకు రావాలన్నారు . ఇప్పటికే అసెంబ్లీకి రాకుండా బయట గల్లీల్లో రాజకీయాలు చేసే వ్యక్తికి ప్రజలకు ఏమి చేయగలడని జగన్‌ను చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తనను ప్రజలకు పాస్‌లు జారీ చేయడం కాదు, వారి తరపున సభలో హాజరై సమస్యలను మాట్లాడటం నిజమైన నాయకత్వ లక్షణమని చురకలు వేశారు. ప్రజలు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించింది సభలో వారి తరపున గళం వినిపించాలని గానీ, పారిపోయే నాయకుల్ని చూడాలని కాదన్నారు. ఇకనైనా జగన్ సభకు రావాలని, అలాకాక మౌనంగా ఉంటే కూటమి ప్రభుత్వం మంచిపాలలను అంగీకరిస్తూ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. శాసనసభకు వచ్చి సమస్యలు లేవనెత్తడం, చర్చించడం ప్రతిపక్ష నేత ధర్మం అన్న జీవీ జగన్ దానిని కూడా పక్కనబెట్టి జగన్ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# ఎమ్మెల్యే సత్య ప్రభ చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,( నేటి శుభోదయ) ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసమే స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మంగళవారం స్థానిక పాత తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో తహసీల్దార్ ఎం సూర్యప్రభ అధ్యక్షతన నిర్వహించిన క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డుల లబ్ధిదారులకు అందజేశారు . ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్య ప్రభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు చెక్ పెట్టేందుకే కూటమి ప్రభుత్వం స్మార్ట్ రైస్ కార్డులను తీసుకువచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రజలందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల కోసం తమ ప్రభుత్వం దీపం, ఉచిత బస్సు వంటి పథకాలు అమలు లోకి తెచ్చిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సత్య ప్రభను రేషన్ డీలర్లు సాలువాలు పూలదండలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్డియే కూటమి నాయకులు కొమ్ముల కన్నబాబు, యళ్ల జగదీష్, ఎ వెంకట్రావు, సింగిలిదేవి సత్తిరాజు, పల్లా గోపి, సుంకర సోమరాజు, సత్యంశెట్టి సీతబాబు, రెడ్డి అమర్నాథ్, వెలుగుల నాని, అంబటి బుజ్జి, లొ0డ లోవరాజు, యర్రబత్తుల గోవింద నాయుడు, మిరియాల శ్రీను, రేషన్ డీలర్ల ఏపూరు తిరుపతయ్య, తటవర్తి సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్తిపాడులో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పంపిణీ

## దివ్యాంగులకు 150 రైస్ బ్యాగులు పంపిణీ





కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన, టిడిపి, బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా భారీ కేకు కట్ చేసి పవన్ అభిమానులకు, కూటమి నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం 150 మంది దివ్యాంగులు కు 25 కేజీల రైస్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ జన్మదిన వేడుకలు ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి) ప్రత్తిపాడు మండలం సీనియర్ జనసేన పార్టీ యువ నాయకులు గోపిశెట్టి శ్రీను లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాది, గ్రామీణ పరిశ్రమల మండలి రాష్ట్ర డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు, ఎస్ సత్తిరాజు, ఏ వెంకట్రావు సత్యంశెట్టి సీత బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగుల నాని, అంబటి బుజ్జి, దాస0 శేషారావు, రామకుర్తి కామేష్, బొబ్బరాడ ప్రసాద్, మోర్త లాజరు, శీరం శ్రీను, కరణం సుబ్రమణ్యం, గాబు సుభాష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి స్వాగతం పలికిన అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



మచిలీపట్నం సెప్టెంబర్ 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి మండలం లో జరిగే ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు హెలికాప్టర్లో మంగళవారం మధ్యాహ్నం మచిలీపట్నం నగరంలోని జాతీయ కళాశాలలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర జలవనరులు, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు ఓ ఎస్ డి ప్రకాష్, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, తహసిల్దార్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ ,లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపర్తి సుబ్బారావు, స్థానిక నాయకులు బోలెం సాయిబాబు తదితర అధికారులు అనధికారులు మర్యాదపూర్వక పుష్పగుచ్చాలు, శాలువలతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


## పలు గణపతి మండపాలను సందర్శించిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి



మంథని, సెప్టెంబర్-02 (నేటిశుభోదయ): మంథని పట్టణంలోని గరుడ యూత్, విశ్వ బ్రాహ్మణ సంఘం, బామ్ బోలేనాథ్ యూత్ గణేష్ మండపాలను సందర్శించిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ,



నియోజకవర్గం ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ప్రతి ఒక్కరి మీద ఆ ఈశ్వరుడి కృపాదయ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట బీజేపీ పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్ ,లక్ష్మణ్ తో పాటు మండప నిర్వాహకులు రావుల గగన్, తరుణ్, రిటైర్డ్ టీచర్ శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.మండప నిర్వాహకులు బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు సునీల్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## సెప్టెంబర్ 6న ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణ

### జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్




మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్-02 (నేటి శు భోదయ) : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఏ.సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో



తెలిపారు.రాష్ట్రస్థాయి సేల్ సర్వీసెస్ టీం రూపకల్పనలో భాగంగా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, బ్యాట్మెంటన్, క్రికెట్ (పురుషులకు మాత్రమే), యోగ, క్యారం ఫుట్ బాల్ , హాకీ, కబడ్డి లాన్ టెన్నిస్ , పవర్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ (పురుషులకు మాత్రమే) యోగ, కోకో క్రీడా పోటిలు స్త్రీ, పురుషులకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు సెప్టెంబర్ 9,10 తేదీలలో హైదరాబాద్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడలలో పాల్గొనాలని ఆసక్తి ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ట్రావెలింగ్ అలవెన్స్, డి ఎ ఇవ్వబడదని, ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించ బడునని, పూర్తి వివరాల కొరకు 9989090097 నెంబర్ నందు సంప్రదించాలని ఏ. సురేష్ ప్రకటనలో తెలిపారు.

## ప్రజల మనసుల్లో “రాజన్న”గా చిరస్థాయిగా

### పేదల కోసం నిలిచిన మహానేతకు ఘన నివాళి



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజల మనసుల్లో “రాజన్న”గా చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ… “రాజశేఖర్ రెడ్డి పేదల కోసం ప్రవేశపెట్టిన 108 అంబులెన్స్ సేవ, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత కరెంటు వంటి పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ప్రజా హృదయాల్లో రాజన్న ఎల్లప్పుడూ జీవిస్తూనే ఉంటారు” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, లాలామోని చంద్రయ్య, గుత్తి శేఖర్, బండల రాజేందర్ రెడ్డి, నిరంజన్, శ్రీనివాస్ రెడ్డి, పోగుల నర్సింలు, మహాలింగం, సుదర్శన చారి, పబ్బతి మల్లయ్య నర్సింలు, బ్యాగరి మల్లయ్య, తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఖాజ హలి, అంతారం రాములు, కందన శివయ్య, యాదయ్య, టాగుర్ నాయక్, రమేష్ నాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి ప్రత్యేక పూజలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 02(నేటి శు భోదయ): వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా



కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా కుంకుమ పూజ నిర్వహించి ప్రసాద వితరణ గావించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు.మంగళవారం నాటి పూజలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 02(నేటి శు భోదయ): జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించి శరవేగంగా పూర్తి చేయించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్,భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్ లతో కలిసి అధికారులతో ఇందిరమ్మ ఇళ్లు,డబుల్ బెడ్ రూం ఇళ్ల అసంపూర్తి పనులు,ఇతర పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే నాటికే సాధ్యమైనంత వరకు పెండింగ్ పనులను పూర్తి చేసి,ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు.అర్బన్ ఏరియాలలో పెండింగ్లో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల సదుపాయాల కల్పన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యుత్ కనెక్షన్లు,మంచినీటి సరఫరా,రోడ్లు,డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అలాగే,ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు.మంజూరీ తెలుపబడిన లబ్ధిదారులు అందరూ తక్షణమే మార్కింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం చేపట్టేలా చొరవ చూపాలని అన్నారు.లబ్దిదారులకు ఐకేపీ,మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు.అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు,అంగన్వాడీ సెంటర్ల భవనాల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని సూచించారు.ఈ సందర్భంగా ఒక్కో శాఖ వారీగా పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షిస్తూ,అధికారులకు సూచనలు చేశారు.సమీక్షలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్,డీపీఓ శ్రీనివాస్,డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం

### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల తరంగ్. విద్యార్థులకు పోలీసులకు మధ్య తోపులాట. విద్యార్థి నాయకులు అరెస్ట్ పలువురికి గాయాలు.






ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 2:: ఆరు నెలలుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల గోస రేవంత్ రెడ్డికి వినిపించడం లేదా, అని ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ,ఫీజు రీయంబర్స్, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో “మంత్రుల నివాసాలముట్టడి” పోలీసులు విద్యార్థులకు మధ్య తీవ్ర తోపులాట, విద్యార్థి నాయకులు అరెస్టు, పలువురికి గాయాలు. అక్రమంగా అరెస్ట్ చేసి పలు పోలీస్ స్టేషన్లు కు తరలింపు, నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు. రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ నేడు జిల్లా కలెక్టరేట్స్ మరియు జిల్లా కేంద్రాల్లో భారీ ప్రదర్శనలకు పిలుపునిచ్చింది ఈ పిలుపులో భాగంగా హైదరాబాద్ లోని “మంత్రుల నివాసాల ముట్టడి” కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ చేసింది. ఈ సందర్భంగా తమ సమస్యలు మంత్రులకు చెప్పేందుకు వెళ్తున్న విద్యార్థి నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తీవ్ర తోపులాట విద్యార్థులకు, పోలీసులకు మధ్య జరిగింది. ఈ తోపులాటలో విద్యార్థి నాయకులు తీవ్రంగా గాయపడ్డారు,పలువురు చొక్కాలను చింపి పోలీసులు విద్యార్థి నాయకులపై దాడి చేశారు, రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి సుమారు 8,158 కోట్లు పెండింగ్ ఫీజులు బకాయిలు ఉన్నాయి. వాటిని ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ఫీజులను విడుదల చేయకపోవడం వల్లన విద్యార్థులు సర్టిఫికేట్స్ యాజమాన్యాలు ఇవ్వడం లేదని ,దీనివల్ల పై చదువులకు వెళ్ళలేక పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో గత 9 నెలలుగా గురుకులాలు, కెజిబివిలు, ఆశ్రమ పాఠశాలలు మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెండింగ్ ఉన్నాయి. వాటిని విడుదల చేయడం లేదన్నారు. కెజిబివిలు, ఎస్సీ గురుకులాలలో యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్ పూర్తిస్థాయిలో అందించలేదని పుస్తకాలు లేకుండా పాఠాలు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి గత 20నెలలుగా లేరని, విద్యార్థులు చనిపోయిన, సమస్యలు వచ్చిన కనీసం విద్యారంగాన్ని ప ట్టించుకోకునే నాథుడే లేడని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు, యూనివర్శిటీల నిధులు బకాయిలు, పాఠశాల అభివృద్ధి కోసం మన ఊరు మనబడి బకాయిలు ఇలా సమస్తం బకాయిలు విద్యలో ఉన్నాయని తెలిపారు. తక్షణ చర్యలు తీసుకుని ప్రభుత్వం యాజామన్యాలు విద్యార్థులు దగ్గర నుండి ఫీజులను వసూళ్ళ చేయకుండా నిర్ణయం తీసుకోవాలని, ప్రత్యేక జీ.వో. తీసుకుని రావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులపై పోలీసులు కర్కశంగా వ్యవరించి చొక్కాలను చింపివేశారు. అనంతరం బొల్లారం, కార్ఖానా, బోయినపల్లి, తిరుమల గిరి పోలీసు స్టేషన్లుకు అరెస్ట్ చేసి తరలించారు. అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య,అరెస్టులను ఖండించండి.ఫీజులు అడిగితే దాడులు చేస్తారా,అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి. రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు : ఎస్.ఎఫ్.ఐ. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు. రాష్ట్రంలో ఫీజుల బకాయిలు విడుదల చేయాలని ఆందోళన చేస్తున్న విద్యార్థులు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవరించి, దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రజాస్వామ్య వాదులు, మేథావులు, విద్యార్థులు ఖండించాలని ఎస్.ఎఫ్.ఐ. చొక్కాలను చించేశారు.రక్తం వచ్చేలాగా గాయాలు చేశారు. విద్యార్థులను రౌడిలాగా ఈడ్చుకుంటూ వెళ్ళి పోలీసు వ్యాన్లలో వేశారు. అక్రమంగా అరెస్టు చేశారు. కనీసం సమస్యలు చెప్పుకోకుండా పోలీసులు నిర్బంధం ప్రయోగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా చేస్తున్నారు. ఈ చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో ప్రజాస్వామ్యం ఏక్కడుందని, విద్యార్థులు గోస వినేవారు లేరని దుయ్యబట్టారు. ఫీజులను విడుదల చేసి, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని లేకుంటే భవిష్యత్ పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు

### రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అధికారులు లబ్ధిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయిన హౌజింగ్ ఎండి

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను



పరిశీలించి, లబ్దిదారులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత, వెంకటమ్మ, ఆండాలమ్మ,



లలిత, వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్



మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని



విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు

### శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్,సీపీ అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 02(నేటి శుభోదయ): ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య,ఇతర



అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు.జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా,భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని కలెక్టర్,సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు.అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్,ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని,తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు.జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు.ఈ నేపథ్యంలో ఉమ్మెడ మార్గాన్ని,బ్రిడ్జి వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించారు.యంచ గోదావరి బ్రిడ్జితో పాటు,ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని,తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని,జనరేటర్,అంబులెన్సు,మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నిమజ్జనోత్సవంలో ఏ చిన్న అపశ్రుతి జరగకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.కాగా,నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయక బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్,సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,సార్వజనిక్ గణేష్ మండలి



ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్,సీ.పీ సమాలోచనలు జరిపారు.వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు.ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా,నీటిలో మునిగి గల్లంతు కావడం,రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని



సూచించారు.పోలీస్,ఫైర్,ఆర్ అండ్ బీ,ట్రాన్స్కో,పంచాయతీరాజ్, ఫిషరీస్,రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు.జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు.ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని,వారి సూచనలు పాటిస్తూ,నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్,కిరణ్ కుమార్,ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా,భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్,అదనపు డీసీపీ బస్వారెడ్డి,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,మస్తాన్ రావు,మున్సిపల్,ఆర్ అండ్ బీ,అగ్నిమాపక,ఫిషరీస్, పంచాయతీరాజ్,రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## టాస్క్ సెంటర్‌లో ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువు

# సెప్టెంబర్ 4 వరకు పొడిగింపు

### టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జ్ టి.కౌసల్య



మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్-02 (నేటి శుభోదయ) : జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోంది. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జీ టి.కౌసల్య మంగళవారం తెలిపారు. జావా వెబ్ డెవలప్‌మెంట్, పైథాన్, సీ, సీ++, హెచ్‌టిఎంఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్,టాలీ విత్ జీఎస్‌టీ, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె చెప్పారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌసల్య సూచించారు. టాస్క్ సెంటర్లో శిక్షణ పొందిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సెప్టెంబర్ 4లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 90595 06807 నెంబర్ నందు సంప్రదించాలని తెలిపారు.

## పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకం చేసిన వారిని పార్టీ ఉపేక్షించదు

### మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 02(నేటి శుభోదయ) : పార్టీ కార్యకర్తలకు వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన పార్టీ ఉపేక్షించదని భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కెసిఆర్ నిరూపించాడని పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన సొంత కూతురు అయినా కవితను సస్పెండ్ చేయడంలో ఎలాంటి ఆంతర్యం లేదని మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రాణత్యాగానికి వెనుకాడకుండా తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి మెట్టు మెట్టు కూర్చి తెలంగాణను సాధించుకున్న తర్వాత పెద్దదిక్కు లేనటువంటి కుటుంబం ఎలా ఉంటుందో అలా ఉన్న తెలంగాణను గాడిన పెట్టి ఇన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టి మిగులు బడ్జెట్ను రాష్ట్రానికి అందించాడని,అలాంటి కెసిఆర్ పై సిబిఐ నోటీసులు పంపించడం ఎంతవరకు సమంజసం అని,అదే సమయంలో పార్టీకి అండగా నిలబడాల్సిన కవిత ప్రతిపక్షానికి మద్దతు తెలుపుతూ హరీష్ రావు,సంతోష్ రావులను దోషులను చేసి మాట్లాడడం సరైనది కాదని,తన ఇంట్లోనే కలుపు మొక్క పెరిగి వృక్షం అవుతుందని తెలిసి ఆదిలోనే తుంచి వేయాలని ఉద్దేశంతో కవితను పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనను మరిచి ఎంతసేపు కెసిఆర్ కుటుంబం పైన దుమ్మెత్తి పోయడం వారు తప్పులు చేశారని వేలెత్తి చూపడం తప్ప ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం ముగియకముందే రెండు లక్షల కోట్ల అప్పులు చూపించడం ఆయన అసమర్ధ పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.పార్టీ కార్యకర్తలు నాయకులు రానున్న ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ సత్తా చాటి అన్ని స్థానాలు కైవసం చేసుకునే విధంగా సైనికుల లాగా ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్మోహన్,దేవయ్య,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ శోభయాత్రాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్02(నేటి శుభోదయ) : నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ,జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణ రెడ్డి,పోలీస్ కమీషనర్ పీ.సాయి చైతన్య కలిసి గణేష్ శోభాయాత్ర,నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లను మంగళవారం సమీక్షించారు.ఈ సందర్భంగా వారు ప్రధాన రోడ్లు,శోభాయాత్ర మార్గాలు,నిమజ్జన గట్ల వద్ద తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ,పారిశుద్ధ్యం,విద్యుత్ సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి,సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజలు భద్రతగా,శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు.ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు.నిమజ్జన దినాన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్,పోలీస్ కమీషనర్ గణేష్ నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యేకు వివరించారు.అన్ని శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు కిరణ్ కుమార్,అంకిత్,ఏ సి పి రాజా వెంకట్ రెడ్డి,నగర మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్,జిల్లా అధికారులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం అడవిలో రంగారెడ్డి యువకుడు సూసైడ్



రాజేంద్ర నగర్,సెప్టెంబర్ 2(నేటి శుభోదయ):దోర్నాల-శ్రీశైలం నల్లమల అడవిలో ఓ యువకుడు సూసైడ్ చేసుకున్నాడు.రంగారెడ్డి జిల్లా బండ్లగూడ వాసి ముక్కెర సాయికుమార్ (27) చిన్నారుట్ల సమీపంలో చెట్టుకు ఉరేసుకున్నాడు.బెట్టింగ్,చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేసి ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. ఈ ఘటనపై దోర్నాల ఎస్సై మహేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ధర్మవరంలో వైసీపీ నేత మురళీ రాజు ఆధ్వర్యంలో

### వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): దివంగత మాజీ సీఎం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జనహృదయనేత అని ఆయన మరణం ఎందరికో తీరని నష్టం చేకూర్చిందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి రాజు అన్నారు. మండలంలోని ధర్మవరం వైసిపి పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మురళి రాజు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మురళీ రాజు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోతే ఆ మరణాన్ని తట్టుకోలేక సుమారు 700 మంది మృతి చెందారన్నారు. వైయస్సార్ హయాంలో 108, ఆరోగ్యశ్రీ, వివిధ సంక్షేమ పథకాల వల్ల ఎంతో మంది



లబ్ధి పొందారని తెలిపారు. వైయస్సార్ మృతి చెంది 16 సంవత్సరాలు అవుతున్న రాజశేఖర్ రెడ్డి మాత్రం ఇంకా ప్రజల గుండెల్లో బతికే ఉన్నారన్నారు. కోట్లాదిమంది ప్రజల గుండెల్లో రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వైయస్సార్ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, కిల్లాడి బాబ్జి, దొడ్డిపట్ల శివ, జువ్వల దొరబాబు, గోనగాని రామ్మూర్తి, నల్ల వెంకటేష్, గోనగాని రామకృష్ణ, దొడ్డిపట్ల కృష్ణ, పోకనాటి వెంకటేశ్వరరావు, దాడి పుత్రయ్య, యాళ్ల యేసు, జువ్వల ముసలయ్య, తిమ్మిశెట్టి రాజా, తదితరులు పాల్గొన్నారు

## తలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం

### నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

### ప్రారంభించిన శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్



నేటిశుభోదయ/తలకొండపల్లి: తలకొండపల్లి మండలం పోలీస్ స్టేషన్ లో 46 సీసీ కెమెరాలను ప్రారంభించిన ప్రారంభించడం



జరిగింది. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శంషాబాద్ అడిషనల్ డీసిపీ పూర్ణచందర్ నేర రహిత సమజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం .నేరల పరిశోదనకు , ప్రజల భద్రతను మెరుగుపరచడానికి సీసీ కెమెరాలు,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని,వీటి ఏర్పాటుతో నేరాలను కట్టడి చేయొచ్చని శంషాబాద్ అడిషనల్ డీసిపీ పూర్ణచందర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లోని 30 సీసీ కెమెరాలు ప్రారంభించడం జరిగింది.అనంతరం మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో 16 సీసీ కెమెరాలు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పోలీస్ శాఖ నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను శంషాబాద్ అడిషనల్ డీసిపీ పూర్ణచందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శంషాబాద్ అడిషనల్ డీసిపీ పూర్ణచందర్ మాట్లాడుతూ ప్రజల శాంతియుత జీవనానికి పోలీసు శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక వనరులు సమకూర్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు. ప్రజల సురక్షిత జీవనానికి పోలీస్ శాఖ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.సీసీ కెమెరాలు భద్రతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కెమెరాలు నేరాలపై పర్యవేక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజల భద్రతకు ఇది ఒక నూతన అడుగు లాంటిదన్నారు. ప్రస్తుతం మహిళలపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు మహిళల రక్షణకు ఒక శక్తివంతమైన ఆయుధంలా పనిచేస్తాయని తెలిపారు.ట్రాఫిక్ జాం,రోడ్డుప్రమాదాలను తగ్గించడంలో కూడా ఈ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి.కెమెరాలు ఉండటంతో నేరస్తుల్లో భయం, ప్రజల్లో భద్రత పట్ల భరోసా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు సీసీ కెమెరాల ఏర్పాటులో ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా శంషాబాద్ అడిషనల్ డీసిపీ పూర్ణచందర్ అభినందించారు.ఈ కార్యక్రమంలోని షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ,ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి,తలకొండపల్లి ఎస్ఐ లు శ్రీకాంత్,శేఖర్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, సీసీ కెమెరాల కానిస్టేబుల్ బి జాషువా మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన్మ సార్థకత వై. ఎస్.కే చెల్లింది

### వైసిపి నాయకులు రాష్ట్ర నాయకులు శశి భూషణ్ ఆధ్వర్యంలో వైయస్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన నేతలు



గుడివాడ, సెప్టెంబర్ 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆయన్ను ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా చేసేలా నిలిచాయి. వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా కొడాలి నాని నాయకత్వంలో ముందుకు సాగుతామని గుడివాడ వైసిపి నాయకులు మండలి హనుమంతరావు అన్నారు. వైఎస్సార్.. ఆ పేరు ఓ ప్రభంజనం. నవ్వులో స్వచ్ఛత.. పిలుపులో ఆత్మీయత.. మాట



తప్పని, మడమ తిప్పని గుణంతో, ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన నాయకుడు.పేదవాడి ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన కార్మికుడు జలయజ్ఞంతో రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన కర్షక భగీరథుడు పాలనలోనే కాదు... స్నేహంలోనూ, సాయంలోనూ వై.ఎస్.ది ఓ అరుదైన వ్యక్తిత్వం. మనుషుల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం.నాడు మహానేత వైఎస్సార్ చదువుల కోసం రెండు అడుగులు వేస్తే నేడు తనయుడు జగన్ అదే స్ఫూర్తితో నాలుగడుగులు ముందుకు వేశారన్నారు. వైయస్ జగన్ నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం విద్యను ప్రధాన అంశంగా గుర్తించి అనేక విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. నాడు-నేడు, డిజిటల్ బోధనలు, విద్యాకానుక, అమ్మఒడి, గోరు ముద్ద వంటి పథకాలు దేశంలో మరెక్కడా లేవని, ఏపీ విద్యారంగం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. నాయకులు పాలేటి చంటి మాట్లాడుతూ ప్రజల బాగు కోరిన పాలకుడు ఆరోగ్య శ్రీ, 108 వంటి అద్భుతమైన కార్యక్రమాల ద్వారా దివంగత వైయస్ఆర్ ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచారని, పేదలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఘనత వైయస్సార్ దే అని అన్నారు. ఆయన సంక్షేమ పథకాల స్ఫూర్తితో మన దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలూ ఆరోగ్య శ్రీ వంటి పథకాలు ప్రవేశపెట్టాయన్నారు.జిల్లా అధికార ప్రతినిధి.ఎంవి నారాయణరెడ్డి మాట్లాడుతూ దివంగత మహానేత స్వర్గీయ రాజశేఖర రెడ్డి పరిపాలన ఒక స్వర్ణయుగం లాంటిదని ఆయన పరిపాలనలో బడుగు బాలహీన వర్గాల ప్ర ప్రజలు సఖ సంతోషాలతో వున్నారని పేద ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన అపర భగీరథుడు, జల యజ్ఞం సృష్టికర్త, ఆరోగ్య శ్రీ ప్రదాత, విద్యాదాత, రైతులకు ఉచిత విద్యుత్ , ఫీజు రియంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ముఖ్య మంత్రి. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విక్టర్ మాట్లాడుతూ విశ్వసనీయతకు, మంచితనానికి మారుపేరు డాక్టర్ వైయస్ఆర్ అన్నారు. 16 ఏళ్ల తర్వాత కూడా ప్రజలకు వైయస్ఆర్ పై ఉన్న అభిమానం చెక్కుచెదర్లేదని, తెలుగు నేలపై ఆయన పేరు, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు అజరామరంగా కీర్తింపబడతాయని పేర్కొన్నారు. ఆ మహానేత దారిలోనే ప్రయాణిస్తున్న వైయస్ జగన్ తండ్రిని మించిన తనయుడిగా ఏపీని తీర్చిదిద్దుతున్నారని అన్నారు. మైనార్టీ నాయకులు సయ్యద్ మాట్లాడుతూ ముస్లింలకు ప్రభుత్వ విద్య ఉద్యోగ రంగాలలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత వారిదేనని, వారు చనిపోయేటప్పుడు కూడా ప్రజల సంక్షేమం కొరకు పాటు పడ్డారని, రాజన్న భౌతికంగా మన ముందు లేకపోయిన తెలుగు ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# నందమూరి హరికృష్ణ సేవలు చిరస్మరణీయం

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- నిమ్మకూరులో ఘనంగా హరికృష్ణ జయంతి వేడుకలు
- హరికృష్ణ కుటుంబ సభ్యులు... సహచర ఎమ్మెల్యేలతో కలిసి.. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము
- మహానుభావుడు హరికృష్ణ జయంతి వేడుకల్లో పాల్గొనడం గర్వకారణం
- అన్న ఎన్టీఆర్ తర్వాత అంతటి ఆత్మీయ పలకరింపులు చేసే మంచి వ్యక్తి... సోదరుడు హరికృష్ణ




గుడివాడ, సెప్టెంబర్ 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తెలుగు రాష్ట్రాల్లో స్వర్గీయ నందమూరి హరికృష్ణ చేసిన సేవలు చిరస్మరణీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. పామర్రు మండలం ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరులో స్వర్గీయ నందమూరి హరికృష్ణ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముందుగా హరికృష్ణ సోదరుడు నందమూరి రామకృష్ణ, కుమార్తె నందమూరి సుహాసిని గ్రామంలోని ఎన్టీఆర్ బసవతారకం విగ్రహాల వద్ద హరికృష్ణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం గుడివాడ నుండి కార్ల ర్యాలీగా నిమ్మకూరు చేరుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, తదితర గుడివాడకు చెందిన నాయకులు హరికృష్ణ చిత్రపటానికి నివాళులు అర్పించి... జోహార్ హరికృష్ణ అంటూ నినాదాలు చేశారు. అనంతరం రామకృష్ణ, సుహాసినిలు హరికృష్ణ జయంతి కేకు కట్ చేసి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలకు కేక్ అందజేశారు. ముందుగా హరికృష్ణ జయంతి సందర్భంగా గ్రామంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు, కొప్పర్ల లక్ష్మీ ఛారిటబుల్ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలను రామకృష్ణ, సుహాసిని ప్రారంభించారు. శిబిరంలో అందించిన వైద్య సేవలను మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే రాము జిల్లాలోని ఎమ్మెల్యేలు పరిశీలించారు.ఈ సందర్భంగా జరిగిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... అన్న ఎన్టీఆర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో అంతటి ఆత్మీయ పలకరింపులు చేసే మంచి వ్యక్తి సోదరుడు హరికృష్ణ అని అన్నారు. హరికృష్ణ తన ప్రత్యేక శైలితో, పట్టువదలని స్వభావంతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో చైతన్య రథసారథిగా ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.రాజకీయ నాయకుడిగానే కాకుండా, ఒక నటుడిగా కూడా హరికృష్ణ అసమానమైన ప్రతిభ కనబరిచారని చంద్రబాబు ప్రశంసించారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ రథసారధిగా హరికృష్ణ ఎప్పుడూ ఎన్టీఆర్ వెన్నంటే ఉండేవారనీ, లక్ష కిలోమీటర్లు చైతన్య రథం నడపడం అనేది నేటికీ ఒక చరిత్ర అని అన్నారు. వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. సుహాసిని మాట్లాడుతూ చైతన్య రథం తోలినప్పుడు హరికృష్ణ పడిన కష్టాన్ని కల్లారా చూసానని, హరికృష్ణకు ఇంటికంటే తండ్రి ఎన్టీఆర్ సంరక్షణే ముఖ్యంగా భావించేవారన్నారు. జయంతి సభలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా,యార్లగడ్డ వెంకట్రావు, ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జిల్లాలోని పలువురు రాజకీయ ప్రముఖులు హరికృష్ణ గొప్పతనంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ, సుహాసినిలను మంత్రి రవీంద్ర, కొనకల్ల, ఎమ్మెల్యే రాము మరియు జిల్లాలోని రాజకీయ ప్రముఖులు ఘనంగా సత్కరించారు. హరికృష్ణ జయంతి వేడుకల్లో జిల్లాలోని కూటమి పార్టీల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, జిల్లా ప్రముఖులు పాల్గొన్నారు.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620